www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

విజయ దశమి శుభాకాంక్షలు


సిద్ధమైన హంస వాహనం

శనివారం | 12-10-2024 | పేజీలు: 12+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 178 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ. 9.15 -10.47; దుర్ముహూర్తం: ఉ. 6.11-7.44; అమృతఘడియలు: రా. 6.28-8.00; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | విజయవాడ సిటీ**

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru


భువనేశ్వరి, మంత్రులు అనిత, సవితతో కలెక్టర్ సృజన మాటామంతి

ధూమ్‌ధామ్‌గా..
శక్తి విజయోత్సవం

అబ్బురపరిచిన ప్రత్యేక ప్రదర్శనలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : 'శక్తి విజయోత్సవం' శుక్రవారం ధూమ్‌ధామ్‌గా జరిగింది. అధర్మంపై ధర్మం విజయాన్ని ప్రతిబింబించే దుర్గామాత అంశను తీసుకుని, మహిళల్లో అంతర్లీనంగా ఉన్న శక్తి, ధైర్యం, పట్టుదలతో విజయాన్ని ఎలా సాధించాలో తెలియజెప్పిన ఈ విజయోత్సవం ఆద్యంతం ఆధ్యాత్మికంగా సాగింది. పున్నమిఘాట్ సమీపంలోని బబ్బూరి గ్రౌండ్స్‌లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో తొలిరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, మహిళా మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు. కృష్ణానది తీరం సెట్టింగ్, పడవలపై ఏర్పాటుచేసిన కనకదుర్గమ్మ తొమ్మిది అవతారాలు హైలైట్‌గా నిలిచాయి. హారతుల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందులో భాగంగానే మహా హారతి, శంఖనాదం కార్యక్రమాలు నిర్వహించారు. నాలుగు సాంస్కృతిక వేదికలపై రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. లేపాక్షి, కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, పొందూరు ఖద్దరు.. ఇలా చెప్పుకొంటూ పోతే అనేక హస్తకళాఖండాల స్టాళ్లు అందరినీ ఆకట్టుకున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల రుచులతో కూడిన ఫుడ్ స్టాల్స్ నోరూరించాయి. ఈ రెండు రోజుల్లో బాణసంచా వెలుగులతో పాటు డ్రోన్స్ షో కూడా నిర్వహించనున్నారు.




దుర్గాఘాట్‌లో నవహారతులు




పండ్ల పల్లకీలో ఆది దంపతులు



నేటి అలంకారం
శ్రీరాజరాజేశ్వరీ దేవి



శార్దూలవాహినీ శరణు

ఎరుపెక్కుతున్న ఇంద్రకీలాద్రి | భారీగా పెరిగిన భవానీల రాక

- కిటకిటలాడుతున్న క్యూలైన్లు
- త్వరగానే పూర్తవుతున్న దర్శనం
- నేడు విజయదశమికి ప్రత్యేక ఏర్పాట్లు
- తెప్పోత్సవానికి జలవనరుల శాఖ అనుమతి నో
- దుర్గాఘాట్‌లో హంసపై పూజలు మాత్రమే..
- వర్షం కురిస్తే మహామండపానికే పరిమితం

ఇంద్రకీలాద్రి అరుణశోభితమై అలరారుతోంది. భవానీ మాలధారుల రాకతో శరన్నవరాత్రి ఉత్సవాలు మరింత శోభాయమానమై వెలుగుతున్నాయి. వేడుకలు తుదిదశకు చేరుకోవడంతో భక్తుల రాక కూడా గణనీయంగా పెరిగింది. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో వస్తున్న భక్తులు జై భవానీ.. భజనలతో అమ్మను దర్శించుకుని మాల విరమణ చేస్తున్నారు. శుక్రవారం, మహిషాసురమర్దినీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మను దర్శించి తరించారు.



విజయవాడ/చిట్టినగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : విజయదశమి దగ్గర పడుతుండటంతో ఇంద్రకీలాద్రి భక్తులతో కిటకిటలాడుతోంది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తున్నారు. శుక్రవారం మహిషాసురమర్దినీదేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మను దర్శించి తరించారు. ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి జిల్లాల నుంచి భవానీలు భారీగా వస్తున్నారు. విజయదశమి రోజున శ్రీరాజరాజేశ్వరిగా అమ్మవారిని దర్శించుకునేందుకు ఇక్కడే బస చేస్తున్నారు. దుర్గాష్టమి, పైగా శుక్రవారం.. భక్తుల తాకిడి ఎక్కువగానే ఉన్నా.. క్యూలన్నీ ఆగకుండా కదులుతుండటంతో దర్శనం త్వరగానే పూర్తయింది. వీఐపీ, రూ.500 దర్శనాల కంటే.. ఉచిత, రూ.300, రూ.100 లైన్లలోనే దర్శనం త్వరగా పూర్తవుతోందని భక్తులు చెబుతున్నారు. సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, డీజీపీ సీహెచ్ ద్వారకాతిరుమలరావు, మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు రామాంజనేయులు, వంశీకృష్ణ యాదవ్, గంటా శ్రీనివాసరావు, వసంత కృష్ణప్రసాద్, ఎమ్మెల్సీ హరిప్రసాద్, సినీనటుడు అశోక్‌కుమార్, హీరోయిన్ అనన్య నాగళ్ల శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్నారు. లడ్డూ అమ్మకాలు, వివిధ ఆర్జిత సేవల ద్వారా రూ.63లక్షల99వేల ఆదాయం దేవస్థానానికి సమకూరింది. టీటీడీ తరఫున అధికారులు, అర్చకులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. విజయకీలాద్రిపై చిన్నజీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తరఫున అమ్మవారికి సారె సమర్పించారు. కాగా, విజయదశమి రోజు సాయంత్రం జరిగే ఆది దంపతుల తెప్పోత్సవానికి జలవనరుల శాఖ అనుమతి నిరాకరించింది. కృష్ణానదిలో ఇన్‌ఫ్లో ఎక్కువగా ఉండటం వల్ల దుర్గాఘాట్‌లో హంస వాహనంపై పూజలకే పరిమితం చేశారు. వర్షం కురిస్తే మహామండపంలోనే పూజలు నిర్వహిస్తారు.

ఫుల్లుగా..

రెండు జిల్లాల్లో మద్యం దుకాణాలకు భారీ దరఖాస్తులు

- ఆ ఐదు నియోజకవర్గాల్లో మాత్రం సిండికేట్లు
- గుడివాడ, పామర్రు, పెడన, గన్నవరం, పెనమలూరుల్లో తగ్గిన దరఖాస్తులు

ఎన్టీఆర్ జిల్లాలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు వెల్లువెత్తగా, కృష్ణాజిల్లాలో తమ్ముళ్ల సిండికేట్ల దెబ్బకు దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. ఎన్టీఆర్ జిల్లాలో 113 మద్యం దుకాణాలకు గడువు ముగిసేలోగా 5,785 దరఖాస్తులు రాగా, ఇది రాష్ట్రంలోనే అత్యధికం. కృష్ణాజిల్లాలో మాత్రం సిండికేట్ల ప్రభావంతో దరఖాస్తులకు గండిపడింది. 123 మద్యం దుకాణాలకు 2,850 దరఖాస్తులే అందాయి.

(విజయవాడ/మచిలీపట్నం-ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర నియోజకవర్గమైన మచిలీపట్నంలో 8 మద్యం దుకాణాలుండగా, 296 దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ సగటున ఒక్కో దుకాణానికి 37 దరఖాస్తులు వచ్చాయి. మండలి బుద్ధప్రసాద్ ప్రాతినిధ్యం వహిస్తున్న అవనిగడ్డ నియోజకవర్గంలో 18 మద్యం దుకాణాలకు 558 దరఖాస్తులు వచ్చాయి. సగటున ఒక్కో దుకాణానికి 31 దరఖాస్తులు వచ్చాయి. కృష్ణాజిల్లాలోని గుడివాడ, పామర్రు, పెడన, గన్నవరం, పెనమలూరుల్లో అధికార పార్టీ నాయకులు సిండికేట్‌గా మారి వారు చెప్పినవారే దరఖాస్తు చేసుకునేలా చూశారు.

గుడివాడలో తమ్ముళ్ల సిండికేట్

కృష్ణాజిల్లాలో సగటున ఒక్కో దుకాణానికి 23 దరఖాస్తులు వచ్చాయి. గుడివాడ, పామర్రు, గన్నవరం, పెడన, పెనమలూరుల్లో సగటు కన్నా తక్కువ రావడం గమనార్హం.

- గుడివాడ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడి కనుసన్నల్లో మొత్తం సిండికేట్ నడిచింది. నియోజకవర్గంలో మొత్తం 19 మద్యం దుకాణాలు ఉండగా, కేవలం 225 దరఖాస్తులే వచ్చాయి. సగటున ఒక్కో దుకాణానికి కేవలం 12 దరఖాస్తులే వచ్చాయంటే సిండికేట్ ఎంతగా పనిచేసిందో అర్థమవుతుంది. గుడివాడ మున్సిపాలిటీలో 7 దుకాణాలు ఉండగా, కేవలం 66 దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ ఏడు దుకాణాల్లో ఒక దుకాణానికి అత్యధికంగా 13 దరఖాస్తులు రాగా, మిగిలిన వాటిలో ఒకదానికి 11, మరో మూడింటికి 9 చొప్పున, మరో దానికి ఏడు, మరో దానికి 8 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. గుడివాడ మండలంలోని రెండు దుకాణాలదీ ఇదే పరిస్థితి.. చెరి 12 దరఖాస్తులు వచ్చాయి. గుడ్లవల్లేరు మండలంలోని ఆరు దుకాణాలకు 72 దరఖాస్తులు వచ్చాయి. నందివాడ మండలంలోని నాలుగు దుకాణాలకు 63 దరఖాస్తులు వచ్చాయి.
- గన్నవరం నియోజకవర్గంలో కొన్ని దుకాణాలకే సిండికేట్ పరిమితమైంది. గన్నవరం మండలంలోని 9 దుకాణాలకు 213 దరఖాస్తులు వచ్చాయి. బాపులపాడు మండలంలో 9 దుకాణాలకు 148 దరఖాస్తులు వచ్చాయి. ఉంగుటూరులో 5 దుకాణాలకు 72 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 23 దుకాణాలకు 443 దరఖాస్తులు వచ్చాయి. సగటున 20 చొప్పున దరఖాస్తులు రావడం గమనార్హం.
- పెనమలూరు నియోజకవర్గంలో 24 దుకాణాలకు 593 దరఖాస్తులు వచ్చాయి. సగటున 25 చొప్పున దరఖాస్తులు రావడం గమనార్హం. పెనమలూరు మండలంలో ఐదు దుకాణాలకు మూడింటికి 20 చొప్పున, మరో రెండింటికి 16 చొప్పున దరఖాస్తులు అందాయి.

వీఎంసీలో రికార్డు స్థాయిలో..

మద్యం దుకాణాల దరఖాస్తుల్లో ఎన్టీఆర్ జిల్లా రికార్డు సృష్టించింది. ఎన్టీఆర్ జిల్లాలో 113 మద్యం దుకాణాలకు గడువు ముగిసేలోగా 5,785 దరఖాస్తులు వచ్చాయి. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 39 మద్యం దుకాణాలకు 1,839 దరఖాస్తులు వచ్చాయి. తెలంగాణ సరిహద్దులోని వత్సవాయి మండలంలో రెండు మద్యం దుకాణాలు ఉండగా, ఒక దుకాణానికి 132, మరో దుకాణానికి 120 దరఖాస్తులు రావడం గమనార్హం. పెనుగంచిప్రోలులోని ఓ దుకాణానికి 110 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో సిండికేట్ల ప్రభావం పెద్దగా లేదు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	254
చికెన్ స్కిన్‌లెస్	264

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 525

అమ్మవారి అన్నదానానికి రూ. లక్షా116 విరాళం

పటమట : 12వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు, శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యుడు శాయన సత్యనారాయణ దుర్గగుడిలో జరిగే అన్నదానానికి రూ.లక్షా 116లను ఆలయ ఈవో రామారావుకు శుక్రవారం ఈవో కార్యాలయంలో అందజేశారు. శాయన సత్యనారాయణ కుటుంబ సభ్యులు రాఘవేంద్రరావు, ప్రత్యూష, పద్మావతిలు పాల్గొన్నారు. కనకదుర్గమ్మ అన్నదానానికి 12వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబు దంపతులు ఆలయ ఈవో రామారావుకు రూ.25,116లు విరాళంగా అందజేశారు.

మహిషాసురమర్దినిగా జగజ్జనని


మహిషాసురమర్దినీదేవిగా కాళీమాత, గుణదలలోని శ్రీ మద్దిరావమ్మ తల్లి, కరెన్సీనగర్ కాలనీలో

కృష్ణలంక, అక్టోబరు 11 : త్రిశక్తిపీఠంలోని కాళీమాత అమ్మవారు దసరా శరన్నవరాత్రుల తొమ్మిదవ రోజైన శుక్రవారం భక్తులకు మహిషాసురమర్దినీదేవిగా దర్శనమిచ్చింది. ఉదయాన్నే అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు చేసిన చండీహోమానికి శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు పూర్ణాహుతి సమర్పించారు. విశేష హారతుల అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జి.పుల్లయ్య, కొప్పురావూరి జగదీష్ కుమార్, ఆధ్యాత్మిక సలహాదారు భారతుల విజయ్‌కిరణ్, సూపరింటెండెంట్ ఎ.మధుసూదనరావు పాల్గొన్నారు.

గుణదల శ్రీ మద్దిరావమ్మతల్లి ఆలయంలో...


దత్తపీఠంలో, దర్శిపేటలో

భారతీనగర్: దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం గుణదలలోని శ్రీ మద్దిరావమ్మ తల్లి దేవస్థానంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో శ్రీ మద్దిరావమ్మ తల్లి శ్రీ మహిషాసురమర్దినీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కరెన్సీనగర్ కాలనీలోని దాసాంజనేయ దేవస్థానంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో అమ్మవారిని శ్రీమహిషాసురమర్దినీదేవిగా అలంకరించారు.

పటమట : దసరా నవరాత్రుల్లో భాగంగా తొమ్మిదో రోజు దత్తపీఠంలో కొలువైన మరకత రాజరాజేశ్వరిదేవి మహిషాసురమర్దినిగా అలంకరించారు. ఎర్రటి వర్ణం చీర, సింహవాహనంపై కురులు ఆరబోసుకున్న రౌద్ర శూలం ధరించిన అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. రుత్వికలు శాస్త్రోక్తంగా శతచండీ హోమం జరిపించారు.

రౌద్రరూపిణీగా దర్శిపేట రాజరాజేశ్వరీమాత ...

దర్శిపేటలో ఉన్న రాజరాజేశ్వరిదేవి అమ్మను మహిషాసురమర్దినిగా అలంకరించారు. ఆలయంలో జరిగిన కుంకుమ పూజల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి పోతంశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మొగల్రాజపురం: దసరా మహోత్సవాల్లో శుక్రవారం మొగల్రాజపురం ధనకొండ మీద శ్రీశ్రీశ్రీ దుర్గా భవానీ అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని మహిషాసురమర్దినిగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ●మధురానగర్ మెయిన్ రోడ్డు రత్నా గార్డెన్స్‌లో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా వేడుకల్లో అమ్మవారిని మహిషాసురమర్దనిగా అలంకరించారు. సాయంత్రం మహిళా భక్తులు అఖండ జ్యోతులతో మధురానగర్ వీధుల్లో అమ్మవారి చిత్రపటానితో నగరోత్సవం నిర్వహించారు. దాతల సహకారంతో భక్తులకు ప్రసాద పంపిణీ చేశారు. సాయంత్రం ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమం నిర్వహించారు.

అన్నదానం అభినందనీయం : గద్దె


అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

లబ్బీపేట, అక్టోబరు 11: దసరా పండుగ సందర్భంగా అన్నదానం చేయడం అభినందనీయం అని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 15వ డివిజన్ రఘురోడ్డులో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, నిర్వాహకులు ఆయనను సన్మానించి, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణలంక సీఐ నాగరాజు, బొప్పన భవకుమార్, గాదిరెడ్డి అమ్ములు, రమేష్, గోగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాగ్‌పికర్స్ కుటుంబాలకు లయోలా భారీ సాయం



కిట్‌లను పంపిణీ చేస్తున్న ఫాదర్ పిఆర్ జాన్, ప్రిన్సిపాల్ ఫాదర్ జీపీపీ కిషోర్, తదితరులు

భారతీనగర్, అక్టోబరు 11: ఆంధ్రా లయోలా కళాశాలలో ఆంధ్రా లయోలా సంస్థలు, లిస్సీ ఫౌండేషన్ దాతల భాగస్వామ్యంతో జీవనాధారం కోల్పోయిన వరద ప్రభావిత రాగ్‌పికర్స్ కుటుంబాలకు చేయూత కిట్‌లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెక్టార్ ఫాదర్ పిఆర్ జాన్ మాట్లాడుతూ ప్రతి కిట్ కుటుంబాల అత్యవసర అవసరాలకు అనుగుణంగా రూపొందించినట్లు తెలిపారు. ఇందులో రెండు బెడ్‌సీట్లు, తువాళ్ళు, దోమతెర, వంటపాత్రలు, శుభ్రత కిట్, గ్యాస్ స్టౌవ్, చాప, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఫాదర్ జాన్, ప్రిన్సిపాల్ ఫాదర్ జీపీపీ కిషోర్, ఎస్‌జె డైరెక్టర్ ఫాదర్ బాలా, పిటీ పార్కర్, ఎం.మణి రాజు, డాక్టర్ ఎ. శామ్యూల్ దయాకర్, ఏఎల్ఐఈటీ వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి



కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న అన్నే శివనాగేశ్వరరావు, గద్దె శేషగిరిరావు

ఆటోనగర్, అక్టోబరు 11: వరద సమయాల్లో పారిశుధ్య కార్మికులు చేసిన సేవలు ఎనలేనివని జమాక్ స్టోర్స్ మాజీ చైర్మన్ కత్తిక శివ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఐలాలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు దసరా సందర్భంగా కత్తిక శివనాగేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు అందజేశారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ గద్దె శేషగిరిరావు, ఐలా మాజీ పాలక వర్గ సభ్యులు సుంకర దుర్గప్రసాద్, అన్నే శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్వారీ సెంటర్ ఉత్సవాల్లో ఎంపీ శివనాథ్


దసరా ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ శివనాథ్

వన్‌టౌన్: 39వ డివిజన్ క్వారీ సెంటర్‌లో కనకదుర్గమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా మహోత్సవాల్లో శుక్రవారం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. మహిషాసురమర్దినీ రూపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొప్పురావూరి తేజ, మక్కా కృష్ణ, చిక్కా సత్యనారాయణ, కొత్తా ఫణి, నక్కా బాలాజీ, కె.శివశర్మ, సింగంరెడ్డి ప్రదీప్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు పాల్గొన్నారు.


విజేత
Fresh Healthy Living
వినియోగదారులకు, మిత్రులకు
శ్రేయోభిలాషులకు మరియు
సిబ్బందికి
విజయదశమి శుభాకాంక్షలు
KHEERA ₹29 Vijetha Price PER KG
CABBAGE ₹29 Vijetha Price PER KG
BEET ROOT ₹34 Vijetha Price PER KG
COCONUT ₹35 Vijetha Price PER PC
PUMPKIN (DISCO MINI / RED / WHITE) ₹36 Vijetha Price PER KG
POTATO ₹49 Vijetha Price PER KG
MIRCHI (BLACK / GREEN) ₹49 Vijetha Price PER KG
TURAI (RIDGE GOURD) ₹55 Vijetha Price PER KG
BANANA RAW ₹59 Vijetha Price PER KG
BENDI / DONDA ₹59 Vijetha Price PER KG
ONION RED ₹65 Vijetha Price PER KG
TOMATO LOCAL ₹79 Vijetha Price PER KG
LEMON ₹149 Vijetha Price PER KG
KIRAN MELON ₹32 Vijetha Price PER KG
BANANA FRUIT ₹45 Vijetha Price PER KG
PAPAYA / ORANGE NAGPUR ₹59 Vijetha Price PER KG
APPLE SHIMLA ₹159 Vijetha Price PER KG
POMEGRANATE ₹299 Vijetha Price PER KG
ORIGINAL KIMIA DATES / ELEPHANT DATES KIMJO 400G BOX BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 310/320
SUNFEAST YIPPEE NOODLES ATTA 280G BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 112
BINGO NO RULZ MASALA CURLZ 80G / BINGO MAD ANGLES ACHAARI MASTI 130G BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 50
SUNFEAST DARK FANTASY CHOCO FILLS 600G BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 350
LAL SWEETS (ENTIRE RANGE) BUY 1 GET 1 FREE Vijetha Offer
HERSHEY'S MILKSHAKE CHOCOLATE 180ML BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 40
MANGALDEEP AGARBATTI SANDAL 160 STICKS BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 120
NIVEA BODY LOTION COCOA NOURISH 400ML / SOFT CREME LIGHT MOISTURIZER 300ML NOURISHING BODY MILK 600ML / BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 399-625
BRUT 200MLDEO (SELECTED RANGE) BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 399
MR MUSCLE TOILET CLEANER 500ML BUY 2 GET 1 FREE Vijetha Offer MRP ₹ 105
ODONIL ROOM SPRAY 240ML (ENTIRE RANGE) BUY 1 GET 1 FREE Vijetha Offer MRP ₹ 169
HERITAGE GHEE COW 1000ML POUCH ₹599 ONLY Vijetha Price MRP ₹ 685
RAAGA SUNFLOWER OIL 1LTR POUCH ₹125 ONLY Vijetha Price MRP ₹ 145
HERITAGE PANEER 200G ₹99 ONLY Vijetha Price MRP ₹ 120
DAAWAT SUPER BASMATI RICE 1KG ₹179 ONLY Vijetha Price MRP ₹ 232
AASHIRVAAD VERMICELLI NON ROASTED 850G ₹49 ONLY Vijetha Price MRP ₹ 75
AASHIRVAAD GULAB JAMUN MIX 175G ₹56 ONLY Vijetha Price MRP ₹ 145
HERITAGE DOODH PEDA 200G ₹99 ONLY Vijetha Price MRP ₹ 125
MCCAIN FRENCH FRIES 420G ₹80 ONLY Vijetha Price MRP ₹ 120
MAGGI NOODLES MASALA 560G ₹12 OFF ON MRP Vijetha Offer MRP ₹ 112
MINUTE MAID PET PULPY ORANGE 1LT ₹15 OFF ON MRP Vijetha Offer MRP ₹ 90
PARACHUTE COCONUT OIL 600ML ₹44 OFF ON MRP Vijetha Offer MRP ₹ 273
ARIEL MATIC LIQUID 3.2LTR POUCH (FRONT / TOP LOAD) ₹130 OFF ON MRP Vijetha Offer MRP ₹ 729/719
VIM SOAP ANTI SMELL 200G*5PC SET (PUDINA / NEEM) ₹15 OFF ON MRP Vijetha Offer MRP ₹ 130
OFFERS VALID FROM 11th TO 13th OCTOBER 2024 ONLY. VISIT OUR STORE FOR MANY MORE OFFERS
SINCE 1999 In Customer Service
Download the App & get groceries delivered in 60 mins
Vijetha Supermarkets Pvt. Ltd.
Telangana & Andhra Pradesh
vijethasupermarkets
VijethaSuperMarketsPvtLtd
Scan to download app
*T&C Apply.

డబ్బు కోసమే లోకోపైలెట్ హత్య

● నిందితుడు బిహార్ వాసి ● పోలీసుల అదుపులో నిందితుడు?

విజయవాడ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : నైజాం గేటు వద్ద రైల్వేట్రాక్‌పై జరిగిన లోకో పైలట్ హత్య కేసులో రైల్వే పోలీసులు పురోగతిని సాధించారు. ఒక ఆటోడ్రైవర్‌పై హత్యాయత్నం చేసి, లోకోపైలెట్‌ను చంపిన నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేసినట్టు సమాచారం. నిందితుడు బీహార్‌కు చెందిన వాడని గుర్తించారు. పోలీసులు రెండు బృందాలుగా విడిపోయి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఘటన తర్వాత నిందితుడు మిల్క్ ఫ్యాక్టరీ వద్ద ఉన్న గూడ్స్ యార్డుకు పారిపోయాడు. అక్కడే తలదాచుకుంటున్నాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. బీహార్‌కు చెందిన ఈ యువకుడు కొద్దిరోజుల క్రితం విజయవాడకు వచ్చాడు. కూలి పనుల్లో కుదురుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. ఎక్కడా పని దొరకలేదు. అక్కడి నుంచి తెచ్చుకున్న డబ్బులు ఖర్చయిపోయాయి. దీనితో కొన్నిరోజులుగా డబ్బుల కోసం నానాపాట్లు పడుతున్నాడు. ఈనెల తొమ్మిదో తేదీ రాత్రి దుర్గగుడి టోల్‌గేటు వద్ద హల్‌చల్ చేశాడు. పోలీసులు అతడి ప్రవర్తన చూసి మద్యం తాగి ఉన్నాడని భావించి జీపులో ఎక్కించారు. అక్కడి నుంచి తీసుకెళ్లి రైల్వేస్టేషన్ వద్ద దింపారు. రైల్వేస్టేషన్‌లోకి వెళ్లిన తర్వాత డబ్బుల కోసం ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నాడు. తనను ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు ఒంటిపై ఉన్న చొక్కా విప్పేశాడు. దాన్ని పదో నంబరు ప్లాట్‌ఫాంపై ఒక ప్రదేశంలో భద్రంగా పెట్టాడు. తర్వాత కొద్దిసేపు ట్రాక్ మధ్య నుంచి ప్లాట్‌ఫాంలు మారాడు. అక్కడి నుంచి నడుచుకుంటూ నైజాం గేటు వైపునకు వెళ్లాడు. ఇక్కడ పట్టాల పక్కన పడిఉన్న ఇనుప రాడ్‌ను తీసుకున్నాడు. దానితో ఆటోలో నిద్రపోతున్న డ్రైవర్ తలపై బలంగా కొట్టాడు. ఈ దృశ్యాలు అక్కడ ఉన్న సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. తర్వాత అక్కడి నుంచి ట్రాక్‌పైకి వచ్చాడు. ఇంజన్‌ను స్టేషన్‌కు తీసుకెళ్లడానికి ఒంటరిగా వస్తున్న లోకోపైలెట్ ఎబునైజర్‌పై దాడి చేశాడు. అతడి జేబులో ఉన్న డబ్బులు తీసుకుని నడుచుకుంటూ పదో నంబర్ ప్లాట్‌ఫాంపైకి వెళ్లాడు. చొక్కా తొడుక్కుని వచ్చిన దారిలోనే తిరిగి గూడ్స్ యార్డు వద్దకు వెళ్లిపోయాడు. ఇక అక్కడే దాక్కుని ఉన్నాడు. సీసీ కెమెరాల ద్వారా నిందితుడ్ని గుర్తించినట్టు తెలిసింది. దీనికి సంబంధించిన వివరాలను రైల్వే పోలీసులు శనివారం వెల్లడించే అవకాశాలు ఉన్నాయి.

పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ


ఆయుధ పూజలో పాల్గొన్న సీఐ ఎ.నాగమురళి

వన్‌టౌన్, అక్టోబరు 11: దుర్గ గుడిలో జరుగుతున్న దసరా మహోత్సవాలను పురస్కరించుకుని దుర్గమ్మకు పుట్టిల్లు అయిన వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో శుక్రవారం ఆయుధ పూజ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వన్‌టౌన్ స్టేషన్ సీఐ గురు ప్రకాష్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. కాగా, గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ కార్యక్రమం జరిగింది. స్టేషన్ సీఐ ఎ.నాగమురళి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు, సిబ్బంది, పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

వన్‌టౌన్, అక్టోబరు 11 : దసరా మహోత్సవాల తొమ్మిదో రోజైన శుక్రవారం ఇంద్రకీలాద్రిపై మహిషాసుర మర్దనిగా దర్శనమిచ్చిన అమ్మవారిని డీజీపీ ద్వారకా తిరుమలరావు కుమార్తెలతో కలిసి ఆలయానికి విచ్చేసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అధికారులు చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదం, ఆశీస్సులు అందజేశారు.


డీజీపీ ద్వారకా తిరుమలరావుకు లడ్డూప్రసాదం, చిత్రపటం అందజేస్తున్న ఈవో

- కనకదుర్గమ్మను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, సినీనటుడు, నిర్మాత కె.అశోక్‌కుమార్‌లు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్రం అన్నివిధాల పురోభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. భక్తులకు చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు.
- సినీనటి అనన్య నాగళ్ల శుక్రవారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భక్తులకోసం మంచి ఏర్పాట్లు చేసిందని చంద్రబాబును కొనియాడారు. అనంతరం ఆమెకు శేషవస్త్రం, ఆశీస్సులు, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.
- జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ శుక్రవారం కనకదుర్గమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి శేషవస్త్రం, ఆశీస్సులు, లడ్డూ ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

గురువారం నాటి ఆదాయం రూ. 80.71 లక్షలు

వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ దసరా మహోత్సవాలు గురువారం నాటికి ఎనిమిది రోజులు ముగిశాయి. గురువారం దుర్గాదేవి అలంకారంలో కనకదుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రూ.500ల టిక్కెట్ల ద్వారా రూ.24,61,500లు, రూ.300ల టిక్కెట్‌ల ద్వారా రూ.5,58,300లు, రూ.100ల టిక్కెట్ల ద్వారా రూ.37,33,000లు ఆదాయం సమకూరింది. లడ్డూల విక్రయాల ద్వారా రూ.6,72,135, ఆరు లడ్డూల ప్యాకింగ్ ద్వారా రూ.35,22,700లు ఆదాయం వచ్చింది. పరోక్ష ప్రత్యేక కుంకుమార్చన రూ.3000 టికెట్ ద్వారా రూ.72వేలు, చండీహోమం రూ.4వేల టిక్కెట్ల ద్వారా రూ.44వేలు, శ్రీచక్ర నవావరణార్చన టిక్కెట్ రూ.3,000 ద్వారా రూ.3వేలు ఆదాయం వచ్చింది. ప్రత్యేక ఖడ్గమాల టిక్కెట్ రూ.5,116 ద్వారా రూ.5,116లు, పబ్లికేషన్‌లు, ఫోటోలు, క్యాలెండర్ల ద్వారా రూ.5,339లు ఆదాయం సమకూరింది. ఇతరత్రా ఆదాయం రూ.300లు, తలనీలాల సమర్పణ రూ.40 టిక్కెట్ ద్వారా రూ.3,51,760లు సమకూరింది. హుండీ డొనేషన్లు ద్వారా రూ.2వేలు రాగా, మొత్తంగా కనకదుర్గమ్మకు గురువారం నాటి ఆదాయం రూ.80,71,450లు సమకూరింది.

విజయ పునఃప్రారంభం

● చిట్టినగర్ పాల ఫ్యాక్టరీని ముంచెత్తిన బుడమేరు వరద

● 40 రోజులపాటు నిలిచిన ఉత్పత్తి.. ●ఎట్టకేలకు నేడు పునఃప్రారంభం

● చలసాని ముందుచూపుతో 'కామధేను'లా ఆదుకున్న వీరవల్లి ప్లాంటు

(విజయవాడ - ఆంధ్రజ్యోతి) : బుడమేరు సృష్టించిన వరద విలయంలో చిక్కుకుని సుమారు 40 రోజులపాటు మూతపడిన చిట్టినగర్ మిల్క్ ఫ్యాక్టరీ ఎట్టకేలకు విజయదశమి రోజు మళ్లీ పునఃప్రారంభం కానుంది. కృష్ణా మిల్క్ యూనియన్ ప్రారంభమై సుమారు ఆరు దశాబ్దాలు అవుతోంది. ఈ ఆరుదశాబ్దాల కాలంలో ఒక్కరోజు కూడా ప్లాంటు మూతపడింది లేదు. అలాంటిది బుడమేరు దెబ్బకి విజయ డెయిరీ చరిత్రలో తొలిసారి నెలరోజులకుపైగా ప్లాంటు మూతపడింది. సెప్టెంబరు 1వ తేదీన విజయవాడను బుడమేరు వరద ముంచెత్తడంతో చిట్టినగర్‌లోని కృష్ణామిల్క్ యూనియన్‌లో సుమారు ఐదారు అడుగుల మేర వరద నీరు చేరింది. వారం రోజులపాటు నీరు నిల్వ ఉండిపోవడంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోయి ప్లాంటులో ఉత్పత్తిని నిలిపివేశారు.


నీట మునిగిన మిల్క్ ఫ్యాక్టరీ (ఫైల్ ఫొటో)

మోటార్లు నీటమునగడంతోపాటు కోట్లు విలువైన యంత్రాలు సైతం వారం రోజులపాటు నీటిలో ఉండిపోవడంతో చాలావరకు పనిచేసేందుకు మొరాయించాయి. సుమారు రూ.70 కోట్లకుపైగా నష్టం వాటిల్లింది.

చలసాని ముందుచూపు ఆదుకుంది..

చిట్టినగర్ మిల్క్ ఫ్యాక్టరీ నీటమునగడంతో ఇక్కడ ఉత్పత్తి నిలిచిపోయింది. ఈ విపత్తు సమయంలో కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ముందు చూపు విజయ డెయిరీ మనుగడను ప్రశ్నార్థకం కాకుండా కాపాడింది. నెల రోజులకుపైగా ఉత్పత్తులు నిలిచిపోతే ఇక ఆ బ్రాండును ప్రజలు మర్చిపోవడం సహజం. కానీ చిట్టినగర్ మిల్క్ ఫ్యాక్టరీ ముంపు బారిన పడిన సమయంలో ప్రాజెక్టు కామధేను విజయ డెయిరీని కాపాడింది.

బాపులపాడు మండలం వీరవల్లిలో దేశంలోనే అత్యాధునికమైన డెయిరీ ప్రాసెసింగ్ ప్లాంట్‌ని ప్రాజెక్టు కామధేను పేరుతో చలసాని ఆంజనేయులు ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఈ ప్లాంటే మిల్క్ యూనియన్ పాలిట ఆపద్బంధువు అయింది. ప్రస్తుత పరిస్థితుల్లో నెలరోజులపాటు ఉత్పత్తి నిలిచిపోతే కృష్ణా మిల్క్ యూనియన్ ఉనికికే ప్రమాదం వాటిల్లేది. దీంతో యూనియన్‌ను నమ్ముకున్న లక్షలాది మంది రైతులతోపాటు యూనియన్‌ను నమ్ముకుని జీవిస్తున్న వేలాది మందికి ఉపాధి లేకుండా పోయేది.

వీరవల్లిలో 28 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లతో నిర్మించిన ప్లాంటులో 4లక్షల లీటర్ల సామర్థ్యంతో పాలు, పెరుగును ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. అవసరాన్నిబట్టి ఈ ప్రాజెక్టును 6 లక్షల లీటర్ల వరకు విస్తరించుకునే సౌలభ్యం ఉంది. ఇప్పుడు ఇదే కృష్ణా మిల్క్‌యూనియన్‌కు వరంగా మారింది. ఈ 40 రోజులపాటు ఈ ఫ్యాక్టరీ నుంచే విజయ ఉత్పత్తులు మార్కెట్‌లోకి వచ్చాయి. ఎట్టకేలకు చిట్టినగర్ ఫ్యాక్టరీ కూడా శనివారం విజయదశమి రోజున పునఃప్రారంభం కానుండటంతో కృష్ణా మిల్క్ యూనియన్ రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

PUBLIC NOTICE

Under instructions clients 1) Vandrasi Ganga Anand, S/o Varahalu, 2) Vandrasi Varahalu, S/o. Chinna, R/o. D#9-12-5, Pailavari Street, Kothapeta, Vijayawada 520001, A.P., Registered Notice dated 18-07-2024 issued for reliefs Specific Performance of Sale of the Schedule Property and other Reliefs and to do needful by the following: 1.M/s Kay Stone Infra-Con (India) Pvt. Ltd., Rep. Managing Director Lingam Srinivas, S/o. Lakshmana Bapuji, Flat No. 301, P.S Residency, Jaihind Enclave, Madhapur, Hyderabad - 500 081. Ph: 040 - 2311 7773, 9642643399, e-mail:kmssastry1951@gmail.com. **(Developer) 2.** Lingam Srinivas, S/o. Lakshmana Bapuji, Plot no. 22, Road No. 6, Sector 1, Lotus Landmark, Ayodhya Nagar, Vijayawada. Ph: no. 9642643399 (M.D. M/s Kay Stone Infra-Con (India) Pvt. Ltd., personal capacity), **3.** Manchiraju Siva Surya Narayana, S/o Ramachandra Authorized Signatory Representing Mr. Lingam Srinivas, Managing Director, M/s Kay Stone Infra-Con (India) Pvt. Ltd., 41-14-22, Shankarmatam Street, Krishna Lanka, Vijayawada. NTR District-520013 (Authorised Signator : M.D. M/s Kay Stone Infra-Con (India) Pvt. Ltd), **4.** Mrs. Karimunnisa Begum, W/o. Mohd. Ali Khan D#75-12-148, Santhi Street, Bhavani Puram, Vijayawada - 520 012. (Addressee Nos. 2 to 4 are Land owners of Apartments Complex of which Schedule Property is part). **5.** Mrs. Shaik Azimunnisa Begum, W/o. Shaik Shamsh Mohiddin, D#75-12-148, Santhi Street, Bhavani Puram, Vijayawada - 520 012. **6.** Mr. Md. Khasim, s/o Late Md. Galab, D#75-5-11, Presidents Street, Bhavani Puram, Vijayawada - 520 012
7. Sri. Jaspreet Singh Lamba, S/o Jasbir Singh Lamba, D#54-20/4-1, Gurunanak Colony, Vijayawada. NTR District-520008.
The Registered Notice followed by E-mail/ Whats-App Notice also, and deemed received by all. No reply /compliance. Default amounting Criminal Breach of Trust, Cheating other Offences.
The Public Notice / Reminder to all, for making any claims, objections to Notice Reliefs, and any acts contra to render liable, Costs, Civil / Criminal proceedings. Public Civil Authorities and General Public, demanded not to entertain property Transfer/Mutation etc., without Notice to my clients.
Schedule: All that forming part and parcel of Flat No. 316 in the Third Floor, East Facing, admeasuring 1342 sq. ft. (including common areas & balconies) together with 28.58 sq. ft. undivided share of land at "AVSR Sky Court" in R.S. Nos. 26/1B & 26/2, Bhavani Puram, Vijayawada (from the 'Developer's share' as defined under clause 2.2 of the G.P.A). Boundaries: North: Open to Sky, South: Open to Sky, East: Corridor, West: Open to Sky.

K.M.S Sastry, Advocate
D#27-17-5, Peddibhotla Vari Street, Governorpert, Vijayawada - 520002
Ph: 9246413543. e-mail:kmssastry1951@gmail.com

ప్రకటన

నా క్లయింట్, NTR జిల్లా, విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్, ఇందిరానాయక్ నగర్ వాస్తవ్యులు శ్రీ పిన్నంశెట్టి శివరామ్ గారి భార్య శ్రీమతి పిన్నంశెట్టి లక్ష్మి గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..
క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కొత్తూరు లక్ష్మీనారాయణ గారి కుమారుడు కొత్తూరు వెంకట చంద్రమోహన్ గారు మరియు శ్రీ ముప్పల వెంకట రామ సుబ్బారావు గారి భార్య ముప్పల వెంకట విజయలక్ష్మి గార్లు, శ్రీ ఇట్లా అప్పల నరసయ్య గారి కుమారుడు ఇట్లా సూర్యనారాయణ గారి నుండి రిజిష్టరు దస్తావేజు నెం. 1557/2008 ద్వారా క్రయం పొంది వీజీటీయమ్ ఉడా వారి వలన ప్రొసిడింగ్స్ నెం. R.C.C. 2/7136/2008 R.L.P. No. 26 / 2009 గా లేఅవుట్ అప్రూవల్ కాబడినట్టి ప్లాట్ నెం.3 ఆస్తిని వారి స్వాధీన హక్కుభుక్తములలో కలిగివున్నారు అని తెలియపరచినారు. కావున నా క్లయింట్, శ్రీమతి పిన్నంశెట్టి లక్ష్మి గారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని క్రయం పొందుటకై విక్రయ ఖరారు పొందియున్నారు. కావున నా క్లయింట్ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని క్రయం పొంది రిజిష్టరు చేయించుకొనుటకు ఎవరికి అయిన ఎటువంటి అభ్యంతరములు గాని, కోర్టు జప్తులు గాని, తనఖాలు గాని మరియేఇతర అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోగా ఈ క్రింది అడ్రసుకు Regd. Post with Ack. Due ద్వారా వారి క్లయిమ్‌లు గాని మరియేఇతర అభ్యంతరములను గాని తెలియజేయగలరు. లేనియెడల ఆపై వచ్చు అభ్యంతరములు గాని, క్లయిమ్‌లు గాని నా క్లయింట్‌ని బైండ్ చేయజాలవు అని యావన్మందికీ తెలియజేయటమైది.
షెడ్యూలు : లోగడ కృష్ణాజిల్లా, ప్రస్తుతము యన్‌టీఆర్ జిల్లా నున్న సబ్ రిజిష్టర్ వారి యిలాకా విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన, నున్న గ్రామ ఆర్.యస్.నెం. 785/1రు VGTM UDA వారి R.L.P. No. 26/2009 దాఖలా ప్లాట్ నెం. 3 దాఖలా చ. 511 గజములు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలముకు హద్దులు : **తూర్పు :** కొరప్రోలు సంజీవరెడ్డి గారి ఆస్తి అ.89.0లు, **దక్షిణం :** లాన్‌వెన్ ట్రిప్స్ వారి ఆస్తి ప్రహరీ గోడ హద్దు అ.51.9.లు, **పడమర :** సాన శ్రీనివాసరావు గారి ఆస్తి, అ.89.0లు, **ఉత్తరం :** అ.40.00 ల వెడల్పు గల రోడ్డు అ.51.9లు.

KOLLIPARA KUMAR, Advocate
Beside Hotel ilapuram Smart, Ramarao Street, Gandhinagar, VJA-3. Cell : 94409 88010

HOUSE FOR SALE

» 40,000/- అద్దె కలిగిన చ.గ 89.47రు 9 పోర్షన్‌లు, 9 సర్వీసులు గల పడమర ఉత్తరం కార్నర్ 3 అంతస్తుల బిల్డింగ్ అమ్మబడును. కొత్తపేట, 1-టౌన్, VJA. Cont: 98481 13815, 98857 40131 AJB -194302

OLD AGE HOME

» శబరి ఓల్డ్ ఏజ్ హోమ్ : వృద్ధులను, బెడ్ పేషంట్‌లను చేర్చుకొనబడును. ఇంటి వాతావరణముతో కూడిన వృద్ధాశ్రమం. సంప్ర. 99669 38969, 90304 76868 AJB-194303

★ శ్రీనివాసం ఓల్డ్ ఏజ్ హోమ్, పెనమలూరు గ్రామ పంచాయితి దగ్గర, ఇంటి వాతావరణంలో వృద్ధులు, పక్షవాతమ్, మంచాన వున్న వారికోసం అన్ని సేవలు: 9542242219 / 9515964594 AJH-002702

FLAT FOR SALE

» 2 & 3 BHK DELUXE FLATS, గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. అయ్యప్పనగర్, కానూరు, పోరంకి, తాడిగడపలలో 34 Lakhs onwards. M.P. Developers సంప్ర.89856 50007. AJB - 88

» పోరంకి, ప్రియ ఫుడ్స్ ఎదురు రోడ్, 2 BHK, 3 BHK ప్రీమియం క్వాలిటీ ఫ్లాట్స్, క్లాస్ లోకేషన్, టాప్ బ్రాండ్స్‌తో నిర్మాణం, గృహ ప్రవేశానికి సిద్ధం. సంప్ర. 76740 82458 AJB - 279

» విజయవాడ, LIC కాలనీ, వాటర్ ట్యాంక్ రోడ్డు, 3BHK 2,600 sft, 3వ ఫ్లోర్, East face, 2 Car Parkings, Fully Furnished తో అమ్మకం. సెల్: 98850 09848 AJB-194993

★ గృహప్రవేశంకు సిద్ధముగా విజయవాడ, పెనమలూరులో, MRO ఆఫీస్ వద్ద New DLX 2BHK (1346 S.ft) ఫ్లాట్స్ - Bank Loan సౌకర్యాలతో 43 లక్షలు : 9701483087 AJH-002550

PLOT FOR SALE

» VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం బెంజిసర్కిల్‌కి 5 కిమీ, బందరు రోడ్డు, నున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, APCRDA ప్లాట్స్ చ.గ 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర.78934 21245 AJB -92

స్థలం అమ్మకం

» కంకిపాడు బస్టాండ్‌కు దగ్గరగా సకల సౌకర్యాలతో 80 ఎ. గేటెడ్ కమ్యూనిటీ నందు 54X37' కొలతలు గల 222 చ.గ N-W కార్నర్ స్థలం అమ్మకం సెల్: 93948 70425 AJB -194025

EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA, ✆ 99493 08940 AJB-194076

» Spot Admissions: BA Rs.5000, BCom 6000, BSc CSc/Elec 7000, MCom / MA English just Rs. 12,000, PLNM Degree College, Opp. ANU, Cont : 9177408565 AJG-203193

TO-LET

» VJA బందరు రోడ్డు, టిక్కిల్‌రోడ్డు మేనర్ ఫుడ్ ప్లాజా ఎదురు రోడ్డులో 2వ ఫ్లోర్‌లో 1500 SFT, PLUG & PLAY ఆఫీసులకు A/c, ఫర్నిచర్‌తో సహా అద్దెకు కలదు. Cell: 98484 67899 AJB -194108

» Boys, Hostel, Hospitals, Clinics office - space, G+2 buildings, 20 Single rooms with attached bathrooms near gannavaram busstand, anjaneya swamy temple street. D.No. 8-181, Cell : 93929 53039 AJB -194077

WANTED

» లేడి టెలికాలర్స్ ప్రముఖ ఆఫీసు నందు పనిచేయుటకు కావలెను. Qlf.10th / Inter, కంప్యూటర్ Knowledge తప్పనిసరి. జీతం 10-12 వేలు + ఇన్సెంటివ్స్. ✆ 99124 21589, 99669 88544 AJB -276

» విరూపాక్ష హస్తకళల షాపులో పనిచేయుటకు ఆడ, మగ హెల్పర్స్ కావలెను. బలాపురం హోటల్ ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ ✆ 94409 90985 AJB -284

» ప్రముఖ సంస్థ నందు కారు నడుపుటకు అనుభవం ఉన్న పర్సనల్ కార్ డ్రైవర్ మరియు అకౌంటెంట్స్ కావలెను. సంప్రదించండి. ✆ 98854 09260 AJB -286

» కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (M) & లేడి క్లర్క్స్ కావలెను. Qlf. 10th, ప్రియాంక ఫైనాన్స్, కోదండ రామిరెడ్డి వీధి, గవర్నరుపేట, విజయవాడ. ✆ 98488 39877 AJB -280

» విజయవాడ నుండి వెలువడే ఉషా సాహితీ పత్రికలో పని చేయడానికి ఫోటోషాప్ వచ్చిన డీటీపీ ఆపరేటర్స్ మరియు యాడ్ రిప్రజెంటేటివ్స్ వెంటనే కావలెను. ఫోన్ : 9849241286, 6301441591. AJG-203199

PROPERTY TO RENT

★ OPPOSITE TO STELLA COLLEGE, 3BHK 5 number bus road, VJA, Behind Metropolitan Hotel, 96529 75679 / 92913 24756 AJH-0872

అమ్మకము

» NH-16 సమీపంలో కేర్ డెంటల్ కాలేజ్ వెనుక, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అనుమతితో (LP No. 7/15) అభివృద్ధి పరచి, ప్రతిపాదిత ORR ను ఆనుకొను 5,780 చ.గ వెంచర్ అమ్మకమునకు కలదు. సంప్ర. 99597 77928, 89783 69494. AJG-203197

COACHING

» శ్రీసాయి సూర్య కోచింగ్ సెంటర్స్, భవానీపురం డైరెక్టు 10th, Inter, Degree మరియు P.G ల అడ్మిషన్ & గైడెన్స్ కొరకు సంప్రదించండి. ✆ 99596 21060 AJB -94111

LEASE

★ Detergent Powder Manufacturing Plant is available for lease with fully equipped with auto pouch packing of 100 grams to 1 kg. capacity of the plant 20 mt /day. Basic raw materials available near by the location. Cont.: 8712298444 AJV_204567

★ విజయవాడ, గాంధీ నగర్‌లో బల్లాపురం హోటల్ ప్రక్కన సాంబమూర్తి రోడ్డులో, నూతన భవనం G+3 బిల్డింగ్ అద్దెకు కలదు. ఫ్లోర్‌కి 7,000 Sq.feet. : 9246497060 AJH-002701

రియల్ ఎస్టేట్

» దసరా శుభాకాంక్షలతో... గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & పొలములు. ఆ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మన్నెం లక్ష్మీ గౌడ్. Ph: 9848986831 AJG-207

» అమరావతి రోడ్డు తాడికొండ, అడ్డరోడ్డు దగ్గర పొన్నెకల్లు ఊరి ప్రక్కనే 40 Acra CRDA ప్లాట్స్. సంప్రదించండి: Ravi. Cont: 9059440723. AJG-203195

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి



చిట్టినగర్, అక్టోబరు 11: దసరా మహోత్సవాలు తొమ్మిదో రోజు శుక్రవారం అమ్మవారు మహిషాసురమర్దినీదేవి అలంకారంలో భక్తులు దర్శనమిచ్చారు. తెల్లవారు జాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు ఆలయాల వద్ద బారులు తీరారు. చిట్టినగర్‌లోని మహాలక్ష్మి అమ్మవారు మహిషాసురమర్దినీదేవి





మహిషాసురమర్దినీదేవిగా మహాలక్ష్మి అమ్మవారు,విజయదుర్గా అమ్మవారు,మంగళగౌరి అమ్మవారు,పోలేరమ్మ,హెచ్‌బీ కాలనీలో శక్తిమాత వద్ద కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

మహిషాసురమర్దినిగా జగజ్జనని

అలంకారంలో భక్తులు దర్శనమిచ్చారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అధ్యక్షుడు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు తదితరులు పర్యవేక్షించారు.

● పాలఫ్యాక్టరీ సమీపంలో విజయదుర్గా రామలింగేశ్వర, పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానంలో విజయదుర్గా అమ్మవారు మహిషాసురమర్దినీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు

● కొత్తపేటలో గంగానమ్మ అమ్మవారి దేవస్థానంలోని మంగళగౌరి అమ్మవారు మహిషాసురమర్దినీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

విశేష అలంకరణలో పోలేరమ్మ

భవానీపురం: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు ఊర్మిళానగర్‌లోని పోలేరమ్మ మహిషాసురమర్దినిగా శుక్రవారం దర్శనమిచ్చారు. విశేష అలంకరణలో భక్తులు పెద్ద ఎత్తున పూజల్లో పాల్గొని నైవేద్యాలు సమర్పించారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు. హెచ్‌బీ కాలనీ సంకల్పసిద్ధి షిర్డి సాయిబాబా ఆలయంలో మహిషాసురమర్దినీదేవి వద్ద 11 మంది చిన్నారులకు అమ్మవారి 10 అవతరాలు, శక్తిమాతగా అలంకరించి పూజలు చేశారు. ముత్తైదవులు వారి నుంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. చిన్నారులకు పట్టువస్త్రాలు, గాజులు, గోరింటాకు, బొట్టు బిళ్లలు, బిస్కెట్లు, చాక్లెట్లు, ప్రసాదాలు, సంచితో పాటు అందజేశారు. భక్తులకు తీర్థప్రసాదాల వినియోగం చేపట్టారు.



పాతశివాలయంలో, వెంకటేశ్వరస్వామిగుడిలో

కేబీఎన్ కళాశాలలో సుహాసిని పూజలు

వన్‌టౌన్: కేబీఎన్ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో కాలేజీలోని దాసాంజనేయ స్వామి ఆలయ సన్నిధిలో శాస్త్రోక్త, వేదోక్త విధానంలో జరుగుతున్న దసరా మహోత్సవాల కార్యక్రమంలో శుక్రవారం ఘనంగా సుహాసిని పూజలు నిర్వహించారు. సుమారు 100 మంది చిన్నారులను సాక్షాత్తు అమ్మవారి బాలా స్వరూపంగా భావించి సుహాసిని పూజలు చేశారు. సంబంధిత హోమాలు, పూజలు, తదితరాలను నిర్వహించారు. మహిషాసురమర్దినీ అలంకారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



కేబీఎన్ కళాశాలలో మహిషాసురమర్దినీదేవి అలంకారంలో అమ్మవారు, సుహాసిని పూజలో పాల్గొన్న చిన్నారులు

● వన్‌టౌన్‌లోని పాత శివాలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాల్లో శుక్రవారం మహిషాసురమర్దినిగా భ్రమరాంబ అమ్మవారు దర్శనం ఇచ్చారు. యధావిధిగా భ్రమరాంబదేవికి, మల్లేశ్వరస్వామివార్లకు అర్చన, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పూజలు నిర్వహించారు.

● వన్‌టౌన్‌బ్రాహ్మణవీధిలోని వెంకటేశ్వరస్వామి గుడిలో జరుగుతున్న దసరా మహోత్సవాల్లో పద్మావతి అమ్మవారు భూదేవి అలంకారంలో శుక్రవారం దర్శనం ఇచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పాతరాజరాజేశ్వరి పేట: స్థానిక 34వ డివిజన్ కేదారేశ్వరపేట శ్రీ శివకాళేశ్వరి అమ్మవారి దేవస్థానంలో తొమ్మిదవ రోజైన శుక్రవారం అమ్మవారు శ్రీ మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉదయం నుండే భక్తులు అధికంగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వచనాలు తీసుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులందరికి ఆలయ నిర్వాహకులు కట్టా బాబ్జి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శనివారం అమ్మవారి శ్రీరాజరాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పెద్దలు వీవీ రమణరావు, కేటీ రాజు, చింతల. లక్ష్మయ్య, వై.రత్న, ఆర్. రాజు, వీకే పద్మనాభం, కన్నా రాజు పాల్గొన్నారు.



శివకాళేశ్వరి అమ్మవారి దేవస్థానంలో

దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న వితరణ



అమ్మవారి సన్నిధిలో దసరా ఉత్సవ కమిటీ

వన్‌టౌన్, అక్టోబరు 11: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని 42వ డివిజన్ భవానీపురంలో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం నిర్వహించిన అన్నవితరణ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), బీజేపీ నాయకులు బబ్బూరి శ్రీరామ్, బబ్బూరి భూపాల్, పి. శ్రీధర్, జనసేన నాయకులు తిరుపతి అనూష, తిరుపతి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



దసరా ఉత్సవాల్లో పాల్గొన్న విజయవాడ ఎంపీ శివనాథ్

క్వారీ సెంటర్ ఉత్సవాల్లో ఎంపీ శివనాథ్

వన్‌టౌన్, అక్టోబరు 11: 39వ డివిజన్ క్వారీ సెంటర్‌లో కనకదుర్గమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా మహోత్సవాల్లో శుక్రవారం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. మహిషాసురమర్దినీ రూపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొప్పురావూరి తేజ, మక్కా కృష్ణ, చిక్కా సత్యనారాయణ, కొత్తా ఫణి, నక్కా బాలాజీ, కె.శివశర్మ, సింగంరెడ్డి ప్రదీప్ రెడ్డి, ఇకా పలువురు నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	254
చికెన్ స్కిన్‌లెస్	264
నెక్ కోడిగుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ. 525	

విజయవాడ

●పశ్చిమ





సామాజిక మార్పు కోసం పోరాడిన లోక్‌నాయక్

వన్‌టౌన్, అక్టోబరు 11: లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ సామాజిక మార్పు కోసం పోరాడిన స్ఫూర్తితో యువత ముందుకు కదలాలని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ 122వ జయంతిని పురస్కరించుకుని తుమ్మలపల్లివారి కళాక్షేత్రం ఎదురుగా ఉన్న జయప్రకాష్ నారాయణ విగ్రహం వద్ద శుక్రవారం నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జయప్రకాష్ నారాయణ విగ్రహానికి నివాళులు సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆనాడు లోక్‌నాయక్ స్ఫూర్తితోనే టీడీపీని స్థాపించారని, ఇప్పుడు చంద్రబాబు నాయుడు కూడా పేద, దళిత వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని



జయప్రకాష్ నారాయణ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా, తూమాటి ప్రేమనాథ్ తదితరులు

సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా

చెప్పారు. లోక్‌నాయక్ రామ్ మనోహర్ లోహియా స్మారక కమిటీ అధ్యక్షుడు, ఉడా మాజీ చైర్మన్ తూమాటి ప్రేమనాథ్ మాట్లాడుతూ బీహార్‌లో అవినీతి, నిరుద్యోగానికి వ్యతిరేకంగా పోరాడినందుకు జయప్రకాష్‌కు లోక్‌నాయక్ బిరుదు వచ్చిందని గుర్తు చేశారు. స్మారక కమిటీ కార్యదర్శి దొడ్ల హేమ, ఆచార్య ఎన్‌జీ రంగా స్మారక కమిటీ కార్యదర్శి ధనశేఖర్, సయ్యద్ రఫీ, పరిశిపోగు రమేష్, స్వామిచరణ్, కిషోర్, లక్ష్మయ్యనాయుడు, సాంబశివరావు, కాకు మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్, NTR జిల్లా, విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్, ఇందిరానాయక్ నగర్ వాస్తవ్యులు శ్రీ పిన్నంశెట్టి శివరామ్ గారి భార్య శ్రీమతి పిన్నంశెట్టి లక్ష్మి గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కొత్తూరు లక్ష్మీనారాయణ గారి కుమారుడు కొత్తూరు వెంకట చంద్రమోహన్ గారు మరియు శ్రీ ముప్పల వెంకట రామ సుబ్బారావు గారి భార్య ముప్పల వెంకట విజయలక్ష్మి గార్లు, శ్రీ ఇట్లా అప్పల నరసయ్య గారి కుమారుడు ఇట్లా సూర్యనారాయణ గారి నుండి రిజిష్టరు దస్తావేజు నెం. 1557/2008 ద్వారా క్రయం పొంది విజిటియమ్ ఉడా వారి వలన ప్రొసిడింగ్స్ నెం. R.C.C. 2/7136/2008 R.L.P. No. 26 / 2009 గా లేఅవుట్ అప్రూవల్ కాబడినట్టి ప్లాట్ నెం.3 ఆస్తిని వారి స్వాధీన పాక్షుభుక్తములలో కలిగివున్నారు అని తెలియపరచినారు. కావున నా క్లయింట్, శ్రీమతి పిన్నంశెట్టి లక్ష్మి గారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని క్రయం పొందుటకై విక్రయ ఖరారు పొందియున్నారు. కావున నా క్లయింట్ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని క్రయం పొంది రిజిష్టరు చేయించుకొనుటకు ఎవరికి అయిన ఎటువంటి అభ్యంతరములు గాని, కోర్టు జప్తులు గాని, తనఖాలు గాని మరియేఇతర అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోగా ఈ క్రింది అడ్రసుకు Regd. Post with Ack. Due ద్వారా వారి క్లయిమ్‌లు గాని మరియేఇతర అభ్యంతరములను గాని తెలియజేయగలరు. లేనియెడల ఆపై వచ్చు అభ్యంతరములు గాని, క్లయిమ్‌లు గాని నా క్లయింట్‌ని బైండ్ చేయజాలవు అని యావన్మందికి తెలియజేయటమైంది.

షెడ్యూలు : లోగడ కృష్ణాజిల్లా, ప్రస్తుతము యన్‌టిఆర్ జిల్లా నున్న సబ్ రిజిష్టర్ వారి యిలాకా విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన, నున్న గ్రామ ఆర్.యస్.నెం. 785/1రు VGTM UDA వారి R.L.P. No. 26/2009 దాఖలా ప్లాట్ నెం. 3 దాఖలా చ. 511 గజములు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలముకు హద్దులు : **తూర్పు** : కొరప్రోలు సంజీవరెడ్డి గారి ఆస్తి అ.89.0లు, **దక్షిణం** : లాప్రెన్ ట్రిప్స్ వారి ఆస్తి ప్రహరీ గోడ హద్దు అ.51.9.లు, **పడమర** : సొన శ్రీనివాసరావు గారి ఆస్తి, అ.89.0లు, **ఉత్తరం** : అ.40.00 ల వెడల్పు గల రోడ్డు అ.51.9లు.

KOLLIPARA KUMAR, Advocate
Beside Hotel ilapuram Smart, Ramarao Street, Gandhinagar, VJA-3. Cell : **94409 88010**

PUBLIC NOTICE


Under instructions clients 1) Vandrasi Ganga Anand, S/o Varahalu, 2) Vandrasi Varahalu. S/o. Chinna, R/o. D#9-12-5, Pailavari Street, Kothapeta, Vijayawada 520001. A.P., Registered Notice dated 18-07-2024 issued for reliefs Specific Performance of Sale of the Schedule Property and other Reliefs and to do needful by the following: 1.M/s Kay Stone Infra-Con (India) Pvt. Ltd., Rep. Managing Director Lingam Srinivas, S/o. Lakshmana Bapuji. Flat No. 301. P.S Residency, Jaihind Enclave, Madhapur. Hyderabad - 500 081. Ph: 040 - 2311 7773, 9642643399, e-mail:kmssastry1951@gmail.com. **(Developer) 2.** Lingam Srinivas. S/o. Lakshmana Bapuji. Plot no. 22, Road No. 6, Sector 1, Lotus Landmark, Ayodhya Nagar. Vijayawada. Ph: no. 9642643399 (M.D. M/s Kay Stone Infra-Con (India) Pvt. Ltd., personal capacity), **3.** Manchiraju Siva Surya Narayana, S/o Ramachandra Authorized Signatory Representing Mr. Lingam Srinivas, Managing Director, M/s Kay Stone Infra-Con (India) Pvt. Ltd., 41-14-22, Shankarmatam Street, Krishna Lanka, Vijayawada, NTR District-520013 (Authorised Signator : M.D. M/s Kay Stone Infra-Con (India) Pvt. Ltd), **4.** Mrs. Karimunnisa Begum, W/o. Mohd. Ali Khan D#75-12-148, Santhi Street, Bhavani Puram, Vijayawada - 520 012. (Addressee Nos. 2 to 4 are Land owners of Apartments Complex of which Schedule Property is part), **5.** Mrs. Shaik Azimunnisa Begum. W/o. Shaik Shamsh Mohiodin, D#75-12-148, Santhi Street. Bhavani Puram, Vijayawada - 520 012. **6.** Mr. Md. Khasim. s/o Late Md. Galab, D#75-5-11, Presidents Street, Bhavani Puram. Vijayawada - 520 012
7. Sri. Jaspreet Singh Lamba. S/o Jasbir Singh Lamba, D#54-20/4-1, Gurunanak Colony, Vijayawada. NTR District-520008.

The Registered Notice followed by E-mail/ Whats-App Notice also, and deemed received by all. No reply /compliance. Default amounting Criminal Breach of Trust, Cheating other Offences.


The Public Notice / Reminder to all, for making any claims, objections to Notice Reliefs, and any acts contra to render liable, Costs, Civil / Criminal proceedings. Public Civil Authorities and General Public, demanded not to entertain property Transfer/Mutation etc., without Notice to my clients.

<u>Schedule:</u> All that forming part and parcel of Flat No. 316 in the Third Floor, East Facing, admeasuring 1342 sq. ft. (including common areas & balconies) together with 28.58 sq. ft. undivided share of land at "AVSR Sky Court" in R.S. Nos. 26/1B & 26/2, Bhavani Puram, Vijayawada (from the 'Developer's share' as defined under clause 2.2 of the G.P.A). Boundaries: North: Open to Sky, South: Open to Sky, East: Corridor, West: Open to Sky.

K.M.S Sastry, Advocate
D#27-17-5, Peddibhotla Vari Street, Governorpert, Vijayawada - 520002
Ph: 9246413543. e-mail:kmssastry1951@gmail.com

























డబ్బు కోసమే లోకోపైలెట్ హత్య

● నిందితుడు బిహార్ వాసి ● పోలీసుల అదుపులో నిందితుడు?

విజయవాడ, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి) : నైజాం గేటు వద్ద రైల్వేట్రాక్‌పై జరిగిన లోకో పైలట్ హత్య కేసులో రైల్వే పోలీసులు పురోగతిని సాధించారు. ఒక ఆటోడ్రైవర్‌పై హత్యాయత్నం చేసి, లోకోపైలెట్‌ను చంపిన నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేసినట్టు సమాచారం. నిందితుడు బీహార్‌కు చెందిన వాడని గుర్తించారు. పోలీసులు రెండు బృందాలుగా విడిపోయి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఘటన తర్వాత నిందితుడు మిల్క్ ఫ్యాక్టరీ వద్ద ఉన్న గూడ్స్ యార్డుకు పారిపోయాడు. అక్కడే తలదాచుకుంటున్నాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. బీహార్‌కు చెందిన ఈ యువకుడు కొద్దిరోజుల క్రితం విజయవాడకు వచ్చాడు. కూలి పనుల్లో కుదురుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. ఎక్కడా పని దొరకలేదు. అక్కడి నుంచి తెచ్చుకున్న డబ్బులు ఖర్చయిపోయాయి. దీనితో కొన్నిరోజులుగా డబ్బుల కోసం నానాపాట్లు పడుతున్నాడు. ఈనెల తొమ్మిదో తేదీ రాత్రి దుర్గగుడి టోల్‌గేటు వద్ద హల్‌చల్ చేశాడు. పోలీసులు అతడి ప్రవర్తన చూసి మద్యం తాగి ఉన్నాడని భావించి జీపులో ఎక్కించారు. అక్కడి నుంచి తీసుకెళ్లి రైల్వేస్టేషన్ వద్ద దింపారు. రైల్వేస్టేషన్‌లోకి వెళ్లిన తర్వాత డబ్బుల కోసం ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నాడు. తనను ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు ఒంటిపై ఉన్న చొక్కా విప్పేశాడు. దాన్ని పదో నంబరు ప్లాట్‌ఫాంపై ఒక ప్రదేశంలో భద్రంగా పెట్టాడు. తర్వాత కొద్దిసేపు ట్రాక్ మధ్య నుంచి ప్లాట్‌ఫాంలు మారాడు. అక్కడి నుంచి నడుచుకుంటూ నైజాం గేటు వైపునకు వెళ్లాడు. ఇక్కడ పట్టాల పక్కన పడిఉన్న ఇనుప రాడ్‌ను తీసుకున్నాడు. దానితో ఆటోలో నిద్రపోతున్న డ్రైవర్ తలపై బలంగా కొట్టాడు. ఈ దృశ్యాలు అక్కడ ఉన్న సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. తర్వాత అక్కడి నుంచి ట్రాక్‌పైకి వచ్చాడు. ఇంజన్‌ను స్టేషన్‌కు తీసుకెళ్లడానికి ఒంటరిగా వస్తున్న లోకోపైలెట్ ఎబునైజర్‌పై దాడి చేశాడు. అతడి జేబులో ఉన్న డబ్బులు తీసుకుని నడుచుకుంటూ పదో నంబర్ ప్లాట్‌ఫాంపైకి వెళ్లాడు. చొక్కా తొడుక్కుని వచ్చిన దారిలోనే తిరిగి గూడ్స్ యార్డు వద్దకు వెళ్లిపోయాడు. ఇక అక్కడే దాక్కుని ఉన్నాడు. సీసీ కెమెరాల ద్వారా నిందితుడ్ని గుర్తించినట్టు తెలిసింది. దీనికి సంబంధించిన వివరాలను రైల్వే పోలీసులు శనివారం వెల్లడించే అవకాశాలు ఉన్నాయి.



గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఆయుధ పూజలో పాల్గొన్న స్టేషన్ సీఐ ఎ.నాగమురళి

వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ

వన్‌టౌన్, అక్టోబరు 11: దుర్గగుడిలో జరుగుతున్న దసరా మహోత్సవాలను పురస్కరిం చుకుని దుర్గమ్మకు పుట్టిల్లు అయిన వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో శుక్రవారం ఆయుధ పూజ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వన్‌టౌన్ స్టేషన్ సీఐ గురు ప్రకాష్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయుధ పూజ నిర్వహించారు. ప్రతి ఏడాది దసరా మహోత్సవాలను పురస్కరించుకుని మహర్నవమి సందర్భంగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ చేయటం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. కాగా, గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ కార్యక్రమం జరిగింది. స్టేషన్ సీఐ ఎ.నాగమురళి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వన్‌టౌన్ స్టేషన్‌లో జరిగిన ఆయుధ పూజలో పాల్గొన్న స్టేషన్ సీఐ గురుప్రకాష్ దంపతులు

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

వన్‌టౌన్, అక్టోబరు 11 : దసరా మహోత్సవాల తొమ్మిదో రోజైన శుక్రవారం ఇంద్రకీలాద్రిపై మహిషాసుర మర్దనిగా దర్శనమిచ్చిన అమ్మవారిని డీజీపీ ద్వారకా తిరుమలరావు కుమార్తెలతో కలిసి ఆలయానికి విచ్చేసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అధికారులు చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదం, ఆశీస్సులు అందజేశారు.

● కనకదుర్గమ్మను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, సినీనటుడు, నిర్మాత కె.అశోక్ కుమార్‌లు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్రం అన్నివిధాల పురోభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. భక్తులకు చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు.

● సినీనటి అనన్య నాగళ్ల శుక్రవారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భక్తులకోసం మంచి ఏర్పాట్లు చేసిందని చంద్రబాబును కొనియాడారు. అనంతరం ఆమెకు శేషవస్త్రం, ఆశీస్సులు, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.



డీజీపీ ద్వారకా తిరుమలరావుకు లడ్డూప్రసాదం, చిత్రపటం అందజేస్తున్న ఈఓ

● జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ శుక్రవారం కనకదుర్గమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి శేషవస్త్రం, ఆశీస్సులు, లడ్డూ ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

గురువారం నాటి ఆదాయం రూ.80.71 లక్షలు

వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ దసరా మహోత్సవాలు గురువారం నాటికి ఎనిమిది రోజులు ముగిశాయి. గురువారం దుర్గాదేవి అలంకారంలో కనకదుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రూ.500ల టిక్కెట్ల ద్వారా రూ.24,61,500లు, రూ.300ల టిక్కెట్‌ల ద్వారా రూ.5,58,300లు, రూ.100ల టిక్కెట్ల ద్వారా రూ.37,33,000లు ఆదాయం సమకూరింది. లడ్డూల విక్రయాల ద్వారా రూ.6,72,135, ఆరు లడ్డూల ప్యాకింగ్ ద్వారా రూ.35,22,700లు ఆదాయం వచ్చింది. పరోక్ష ప్రత్యేక కుంకుమార్చన రూ.3000 టికెట్ ద్వారా రూ.72వేలు, చండీహోమం రూ.4వేల టిక్కెట్ల ద్వారా రూ.44వేలు, శ్రీచక్ర నవావరణార్చన టిక్కెట్ రూ.3,000 ద్వారా రూ.3వేలు ఆదాయం వచ్చింది. ప్రత్యేక ఖడ్గమాల టిక్కెట్ రూ.5,116 ద్వారా రూ.5,116లు, పబ్లికేషన్‌లు, ఫోటోలు, క్యాలెండర్ల ద్వారా రూ.5,339లు ఆదాయం సమకూరింది. ఇతరత్రా ఆదాయం రూ.300లు, తలనీలాల సమర్పణ రూ.40 టిక్కెట్ ద్వారా రూ.3,51,760లు సమకూరింది. హుండీ డొనేషన్ల ద్వారా రూ.2వేలు రాగా, మొత్తంగా కనకదుర్గమ్మకు గురువారం నాటి ఆదాయం రూ.80,71,450లు సమకూరింది.

విజయ పునఃప్రారంభం

● చిట్టినగర్ పాల ఫ్యాక్టరీని ముంచెత్తిన బుడమేరు వరద
● 40 రోజులపాటు నిలిచిన ఉత్పత్తి..
● ఎట్టకేలకు నేడు పునఃప్రారంభం
● చలసాని ముందుచూపుతో 'కామధేను'లా ఆదుకున్న వీరవల్లి ప్లాంటు



నీట మునిగిన మిల్క్ ఫ్యాక్టరీ (ఫైల్ ఫొటో)

(విజయవాడ - ఆంధ్రజ్యోతి) : బుడమేరు సృష్టించిన వరద విలయంలో చిక్కుకుని సుమారు 40 రోజుల పాటు మూతపడిన చిట్టినగర్ మిల్క్ ఫ్యాక్టరీ ఎట్టకేలకు విజయదశమి రోజు మళ్లీ పునఃప్రారంభం కానుంది. కృష్ణా మిల్క్ యూనియన్ ప్రారంభమై సుమారు ఆరు దశాబ్దాలు అవుతోంది. ఈ ఆరుదశాబ్దాల కాలంలో ఒక్కరోజు కూడా ప్లాంటు మూతపడింది లేదు. అలాంటిది బుడమేరు దెబ్బకి విజయ డెయిరీ చరిత్రలో తొలిసారి నెలరోజులకుపైగా ప్లాంటు మూతపడింది. సెప్టెంబరు 1వ తేదీన విజయవాడను బుడమేరు వరద ముంచెత్తడంతో చిట్టినగర్‌లోని కృష్ణామిల్క్ యూనియన్‌లో సుమారు ఐదారు అడుగుల మేర వరద నీరు చేరింది. వారం రోజులపాటు నీరు నిల్వ ఉండిపోవడంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోయి ప్లాంటులో ఉత్పత్తిని నిలిపివేశారు. మోటార్లు నీటమునగడంతోపాటు కోట్లు విలువైన యంత్రాలు సైతం వారం రోజులపాటు నీటిలో ఉండిపోవడంతో చాలావరకు పనిచేసేందుకు మొరాయించాయి. సుమారు రూ.70 కోట్లకుపైగా నష్టం వాటిల్లింది.

చలసాని ముందు చూపు ఆదుకుంది..

చిట్టినగర్ మిల్క్ ఫ్యాక్టరీ నీటమునగడంతో ఇక్కడ ఉత్పత్తి నిలిచిపోయింది. ఈ విపత్తు సమయంలో కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ముందు చూపు విజయ డెయిరీ మనుగడను ప్రశ్నార్థకం కాకుండా కాపాడింది. నెల రోజులకుపైగా ఉత్పత్తులు నిలిచిపోతే ఇక ఆ బ్రాండును ప్రజలు మర్చిపోవడం సహజం. కానీ చిట్టినగర్ మిల్క్ ఫ్యాక్టరీ ముంపు బారిన పడిన సమయంలో ప్రాజెక్టు కామధేను విజయ డెయిరీని కాపాడింది.

బాపులపాడు మండలం వీరవల్లిలో దేశంలోనే అత్యాధునికమైన డెయిరీ ప్రాసెసింగ్ ప్లాంట్‌ని ప్రాజెక్టు కామధేను పేరుతో చలసాని ఆంజనేయులు ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఈ ప్లాంటే మిల్క్ యూనియన్ పాలిట ఆపద్బంధువు అయింది. ప్రస్తుత పరిస్థితుల్లో నెలరోజులపాటు ఉత్పత్తి నిలిచిపోతే కృష్ణా మిల్క్ యూనియన్ ఉనికికే ప్రమాదం వాటిల్లేది. దీంతో యూనియన్‌ను నమ్ముకున్న లక్షలాది మంది రైతులతోపాటు యూనియన్‌ను నమ్ముకుని జీవిస్తున్న వేలాది మందికి ఉపాధి లేకుండా పోయేది. వీరవల్లిలో 28 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లతో నిర్మించిన ప్లాంటులో 4లక్షల లీటర్ల సామర్థ్యంతో పాలు, పెరుగును ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. అవసరాన్ని బట్టి ఈ ప్రాజెక్టును 6 లక్షల లీటర్ల వరకు విస్తరించుకునే సౌలభ్యం ఉంది. ఇప్పుడు ఇదే కృష్ణా మిల్క్‌యూనియన్‌కు వరంగా మారింది. ఈ 40 రోజులపాటు ఈ ఫ్యాక్టరీ నుంచే విజయ ఉత్పత్తులు మార్కెట్‌లోకి వచ్చాయి. ఎట్టకేలకు చిట్టినగర్ ఫ్యాక్టరీ కూడా శనివారం విజయదశమి రోజున పునః ప్రారంభం కానుండటంతో కృష్ణా మిల్క్ యూనియన్ రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

దుర్గమ్మకు టీటీడీ పట్టు వస్త్రాల సమర్పణ



దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పిస్తున్న టీటీడీ అధికారులు

వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రి పై దసరా మహోత్సవాల సందర్భంగా టీటీడీ నుంచి అమ్మవారికి శుక్రవారం పట్టు వస్త్రాలను సమర్పించారు. సహాయ కార్యనిర్వాహణాధికారి బి. దొరస్వామి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను తీసుకువచ్చారు. వీరికి దేవస్థానంలో ఈవో కె.ఎస్.రామరావు, ఏఈవో రత్నరాజు, ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాస శాస్త్రి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం, ఆశీస్సులు అందజేశారు.



అమ్మవారిని దర్శించుకున్న సినీనటి అనన్య నాగళ్ల

అమ్మ దర్శనం ఆహ్లాదకరం..

భవానీపురం : రౌద్ర రూపిణిగా కనకదుర్గమ్మ శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆకాశం మేఘావృతమై వాతావరణం చల్లగా ఉండటంతో భక్తులు ఆనంద పరవశులై అమ్మను విశేషంగా దర్శించుకుంటున్నారు. భవానీల రాక గురువారం రాత్రి నుంచి అనూహ్యంగా పెరగ్గా, సాయంత్రం 4 గంటల నుంచి తగ్గుముఖం పట్టింది. రాత్రి నుంచి ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. శని, ఆదివారాల్లో అధిక సంఖ్యలో భవానీలు రావచ్చుని అధికారులు చెబుతున్నారు. సీఎం చంద్రబాబు దర్శనానంతరం వాతావరణం మధ్యాహ్న వేళల్లో ఆహ్లాదకరంగా ఉండటంతో భక్తులు శుక్రవారం కూడా ఉత్సాహంగా దర్శనానికి వచ్చారు.

ఏఆర్ గ్రౌండ్స్‌లో ఆయుధపూజ

విజయవాడ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : ఎంజీ రోడ్డులోని వ్యాస్ కాంప్లెక్స్ వెనుక ఉన్న ఏఆర్ గ్రౌండ్స్‌లో శుక్రవారం పోలీసులు ఆయుధపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు దంపతులు పాల్గొన్నారు. ఇక్కడ వాహనాలకు పూజలు నిర్వహించారు. ఆయుధగారంలో ఆయుధాలను అమ్మవారి చిత్రపటం వద్ద ఉంచి పూజలు చేశారు.

రౌద్ర రూపిణిగా దుర్గమ్మ





గురువారం నాటి ఆదాయం
రూ.80.71 లక్షలు

వన్‌టౌన్ : దసరా మహోత్సవాలు గురువారం నాటికి ఎనిమిది రోజులు ముగిశాయి. రూ.500ల టిక్కెట్ల ద్వారా రూ.24,61,500లు, రూ.300ల టిక్కెట్ల ద్వారా రూ.5,58,300, రూ.100ల టిక్కెట్ల ద్వారా రూ.37,33,000లు ఆదాయం సమకూరింది. లడ్డూ విక్రయాల ద్వారా రూ.6,72,135, ఆరు లడ్డూల ప్యాకింగ్ ద్వారా రూ.35,22,700 ఆదాయం వచ్చింది. పరోక్ష ప్రత్యేక కుంకుమార్చన రూ.3000 టికెట్ ద్వారా రూ.72వేలు, చండీహోమం రూ.4వేల టిక్కెట్ల ద్వారా రూ.44వేలు, శ్రీచక్ర నవావరణార్చన టిక్కెట్ రూ.3,000 ద్వారా రూ.3వేలు ఆదాయం వచ్చింది. పత్యేక ఖడ్గమాల టిక్కెట్ రూ.5,116 ద్వారా రూ.5,116లు, పబ్లికేషన్‌లు, ఫోటోలు, క్యాలెండర్ల ద్వారా రూ.5,339లు ఆదాయం సమకూరింది. ఇతరత్రా ఆదాయం రూ.300లు, తలనీలాల సమర్పణ రూ.40 టిక్కెట్ ద్వారా రూ.3,51,760లు సమకూరింది. హుండీ డోనేషన్లు ద్వారా రూ.2వేలు రాగా, మొత్తంగా కనకదుర్గమ్మవారికి గురువారం నాటి ఆదాయం రూ.80,71,450లు సమకూరింది.



డీజీపీ ద్వారకా తిరుమలరావుకు లడ్డూప్రసాదం, చిత్రపటం అందజేస్తున్న ఈవో



ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ దంపతులు..

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

వన్‌టౌన్, అక్టోబరు 11 : దసరా మహోత్సవాల తొమ్మిదో రోజైన శుక్రవారం ఇంద్రకీలాద్రిపై మహిషాసుర మర్దనిగా దర్శనమిచ్చిన అమ్మవారిని డీజీపీ ద్వారకా తిరుమలరావు కుమార్తెలతో కలిసి ఆలయానికి విచ్చేసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అధికారులు చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదం, ఆశీస్సులు అందజేశారు.

● కనకదుర్గమ్మను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, సినీనటుడు, నిర్మాత కె.అశోక్‌కుమార్‌లు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్రం అన్నివిధాల పురోభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. భక్తులకు చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు.

● సినీనటి అనన్య నాగళ్ల శుక్రవారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భక్తులకోసం మంచి ఏర్పాట్లు చేసిందని చంద్రబాబును కొనియాడారు. అనంతరం ఆమెకు శేషవస్త్రం, ఆశీస్సులు, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

● జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ శుక్రవారం కనకదుర్గమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి శేషవస్త్రం, ఆశీస్సులు, లడ్డూ ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇవి తొలి దసరా ఉత్సవాలని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయన్నారు. ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా క్యూలలో కూడా చర్యలు తీసుకున్నారని చెప్పారు.



జనసేన ఎమ్మెల్సీ హరిప్రసాద్ కుటుంబసభ్యులు

నిత్యావసరాల ధరలు అదుపు చేయాలి : సీపీఎం డిమాండ్

గవర్నర్‌పేట, అక్టోబరు 11: పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను రాష్ట్ర ప్రభుత్వం అదుపుచేయాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 16 రకాల సరుకులు అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం ఎంజీ రోడ్డులోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరయ్యారు. సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. 'అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసరాల ధరలు అదుపు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకోవాలి. ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలి. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అన్ని రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలి.' అని తీర్మానించారు.

15న అరుణాచలానికి ప్రత్యేక బస్సు

బస్‌స్టేషన్, అక్టోబరు 11: ఆశ్వయుజ పౌర్ణమి సందర్భంగా అరుణాచలంలో గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తుల కోసం ఈనెల 15వ తేదీ రాత్రి 9 గంటలకు విజయవాడ నుంచి ఒక ప్రత్యేక బస్సును నడుపుతు న్నామని ఆర్టీసీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రి 9 గంటలకు బయలుదేరిన బస్సు 16వ తేదీ ఉదయం కాళహస్తి చేరుతుందని, అక్కడ దర్శనవు య్యాక, మధ్యాహ్నం కాణిపాకం చేరుతుందని, వినాయకస్వామి దర్శనమయ్యాక సాయంత్రం గోల్డెన్ టెంపుల్‌కు చేరుతుందని తెలిపారు. రాత్రి బయలుదేరి 17వ తేదీ ఉదయానికి అరుణాచలం చేరుతుందని, గిరి ప్రదక్షిణ, దర్శనం పూర్తయ్యాక తిరిగి బస్సు బయలుదేరుతుందని, 18వ తేదీ ఉదయం 5గంటలకు విజయవాడకు చేరుతుందని పేర్కొన్నారు. రానూపోనూ చార్జీ రూ.2,500 అని, ఇతర ఖర్చులు ప్రయాణికులే భరించుకోవాలని సూచించారు. 95266 సర్వీసు నెంబర్‌లో ఆన్‌లైన్‌లో టికెట్ రిజర్వ్ చేసుకోవచ్చని, 80742 98487, 73828 98942 నెంబర్లకు ఫోన్‌చేసి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు.

నాణ్యతలేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించం
మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరిక



రైతుబజార్‌లో ఉల్లిపాయల నాణ్యతను పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల

పటమట, అక్టోబరు 11: రైతుబజార్లలో నాణ్యత లేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించేది లేదని విక్రయదారులను పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. పటమట, గురునానక్ కాలనీలోని రైతుబజార్లను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట నూనెలు, ఉల్లి, టమాటా విక్ర యాలపై వినియోగదారులతో మాట్లాడారు. పామాయిల్ లీటర్ రూ.110, సన్‌ఫ్లవర్ రూ.124కు విక్రయించే బోర్డులు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఉల్లి, టమాటాల నాణ్యతను మంత్రి పరిశీలించారు. విక్రయదారులకు పలు సూచనలు చేశారు.
















బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	254
చికెన్ స్కిన్‌లెస్	264



నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 525

మహిషాసురమర్దినిగా అమ్మవారు



ముత్యాలంపాడులో కుంకుమ పూజ

సత్యనారాయణపురం, అక్టోబరు 9: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు మహిషాసురమర్థిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. యోధ్యనగర్‌లోని దత్తసాయి శివకామేశ్వరీ పీఠంలో అమ్మవారిని ధర్మపరిషత్ మహాసంస్థాన్ ఆధ్వర్యంలో శివకామేశ్వరిని మహిషాసురమర్థినిగా అలంకరించారు. లోకకల్యాణార్థం పీఠం వ్యవస్థాపకులు అవ్వా హేమసుందర వరప్రసాద్ పీఠాపురానికి చెందిన వేదపండితులతో రుద్ర హోమం, లక్ష్మీగణపతి , చండీహోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కుంకుమ పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

ముత్యాలంపాడులో...

పార్వతీసమేత రామలింగేశ్వరస్వామిదేవాలయంలో శుక్రవారం. అమ్మవారిని మహిషాసురమర్థినిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయప్రాగణంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే బొండా ఉమా

అజిత్‌సింగ్‌నగర్: ఆదిపరాశక్తైన జగన్మాత చల్లని దీవెనలతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని కొరారు.



గవర్నర్‌పేట: చల్లపల్లి బంగ్లా సమీపంలోని కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానంలో అన్నపూర్ణాదేవి శుక్రవారం మహిషాసురమర్థిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈవో యడ్లపల్లి సీతారామయ్య, వంశ పారం పర ధర్మకర్తల పర్యవేక్షణలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం

టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి



పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేస్తున్న పట్టాభి

పాయకాపురం, అక్టోబరు 11 : ఇటీవల వరద ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు అందించిన సేవలు అభినందనీయమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి అన్నారు. 64వ డివిజన్‌ను ఆయన దత్తత తీసుకుని అభివృద్ధి పనుల చర్యలో భాగంగా కండ్రికలోని పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా దుప్పట్లతోపాటు వివిధ రకాల దుస్తులతో కూడిన కిట్‌లను 62 మంది పారిశుధ్య కార్మికులకు అందజేశారు. అనంతరం కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ శనివారం విజయ దశమి పండుగను పురస్కరించుకుని పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వరద ముంపు సమయంలో సీఎం చంద్రబాబు కష్టపడి ఆయన చేపట్టిన సహాయక చర్యలను కొనియాడారు. అనంతరం శివాల యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్ర మంలో పరుచూరి ప్రసాద్, సూరవరపు నాగరాజు, పలగాని భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

విజయ పునఃప్రారంభం

● చిట్టినగర్ పాల ఫ్యాక్టరీని ముంచెత్తిన బుడమేరు వరద ● 40 రోజులపాటు నిలిచిన ఉత్పత్తి..

(విజయవాడ - ఆంధ్రజ్యోతి) : బుడమేరు సృష్టించిన వరద విలయంలో చిక్కుకుని సుమారు 40 రోజులపాటు మూతపడిన చిట్టినగర్ మిల్క్ ఫ్యాక్టరీ ఎట్టకేలకు విజయదశమి రోజు మళ్లీ పునఃప్రారంభం కానుంది. కృష్ణా మిల్క్ యూనియన్ ప్రారంభమై సుమారు ఆరు దశాబ్దాలు అవుతోంది. ఈ ఆరుదశాబ్దాల కాలంలో ఒక్కరోజు కూడా ప్లాంటు మూతపడింది లేదు. అలాంటిది బుడమేరు దెబ్బకి విజయ డెయిరీ చరిత్రలో తొలిసారి నెలరోజులకుపైగా ప్లాంటు మూతపడింది. బుడమేరు వరద ముంచెత్తడంతో చిట్టినగర్‌లోని కృష్ణామిల్క్ యూనియన్‌లో సుమారు ఐదారు అడుగుల మేర వరద నీరు చేరింది. విద్యుత్తు సరఫరా నిలిచిపోయి ప్లాంటులో ఉత్పత్తిని నిలిపివేశారు. కోట్లు విలువైన యంత్రాలు సైతం వారం రోజులపాటు నీటిలో ఉండిపోవడంతో చాలావరకు పనిచేసేందుకు మొరాయించాయి. సుమారు రూ.70 కోట్లనష్టం వాటిల్లింది.



నీట మునిగిన మిల్క్ ఫ్యాక్టరీ (ఫైల్ ఫొటో)

చలసాని ముందు చూపు ఆదుకుంది..

విపత్తు సమయంలో కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ముందు చూపు విజయ డెయిరీ మనుగడను ప్రశ్నార్థకం కాకుండా కాపాడింది. నెల రోజులకుపైగా ఉత్పత్తులు నిలిచిపోతే ఇక ఆ బ్రాండును ప్రజలు మర్చిపోవడం సహజం. కానీ చిట్టినగర్ మిల్క్ ఫ్యాక్టరీ ముంపు బారిన పడిన సమయంలో ప్రాజెక్టు కామధేను విజయ డెయిరీని కాపాడింది. బాపులపాడు మండలం వీరవల్లిలో దేశంలోనే అత్యాధునికమైన డెయిరీ ప్రాసెసింగ్ ప్లాంట్‌ని ప్రాజెక్టు కామధేను పేరుతో చలసాని ఆంజనేయులు ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఈ ప్లాంటే మిల్క్ యూనియన్ పాలిట ఆపద్బంధువు అయింది. వీరవల్లిలో 28 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లతో నిర్మించిన ప్లాంటులో 4లక్షల లీటర్ల సామర్థ్యంతో పాలు, పెరుగును ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. అవసరాన్ని బట్టి ఈ ప్రాజెక్టును 6 లక్షల లీటర్ల వరకు విస్తరించుకునే సౌలభ్యం ఉంది. ఇప్పుడు ఇదే కృష్ణా మిల్క్‌యూనియన్‌కు వరంగా మారింది. ఈ 40 రోజులపాటు ఈ ఫ్యాక్టరీ నుంచే విజయ ఉత్పత్తులు మార్కెట్‌లోకి వచ్చాయి. ఎట్టకేలకు చిట్టినగర్ ఫ్యాక్టరీ కూడా శనివారం విజయదశమి రోజున పునః ప్రారంభం కానుండటంతో కృష్ణా మిల్క్ యూనియన్ రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

సామాజిక మార్పు కోసం లోక్‌నాయక్ పోరాటం

జయప్రకాష్ నారాయణకు బొండా ఉమ నివాళి



వన్‌టౌన్, అక్టోబరు 11: సామాజిక మార్పు కోసం లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ పోరాడారని, ఆయన స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. జయప్రకాష్ నారాయణ 122వ జయంతిని పురస్కరించుకుని తుమ్మలపల్లివారి కళాక్షేత్రం ఎదురుగా ఉన్న విగ్రహం వద్ద శుక్రవారం నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో బొండా ఉమా మాట్లాడారు. జయప్రకాష్ నారాయణ విగ్రహానికి నివాళులర్పించారు. లోక్‌నాయక్, రామ్ మనోహర్ లోహియా స్మారక కమిటీ అధ్యక్షుడు, ఉడా మాజీ ఛైర్మన్ తూమాటి ప్రేమనాథ్. స్మారక కమిటీ కార్యదర్శి దొడ్ల హేమ, ఆచార్య ఎన్జీ రంగా స్మారక కమిటీ కార్యదర్శి ధనశేఖర్, సయ్యద్ రఫీ, పరిశెపోగు రమేష్, స్వామిచరణ్, కిషోర్, లక్ష్మయ్యనాయుడు, సాంబశివరావు, కాకు మల్లికార్జున్ పాల్గొన్నారు.

బీఎస్పీ నగర కన్వీనర్‌గా డేనియల్

దర్నాచౌక్, అక్టోబరు 11: బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) విజయవాడ సిటీ కన్వీనర్‌గా పంది డేనియల్ నియమించారు. గాంధీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పరం జ్యోతి, రాష్ట్ర కోఆర్డినేటర్ పూర్ణచంద్రరావు నుంచి నియామకపత్రాన్ని శుక్రవారం అందుకున్నారు. డేనియల్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి ఈ పదవిని అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ధర్నాచౌక్, అక్టోబరు 11: హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లోని విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సీనియర్ సభ్యుడు ఎం.బాలసూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతీ ఏడాది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు టెస్ట్, నోట్‌బుక్స్ పంపిణీ చేస్తామన్నారు. సహాయ కార్యదర్శి యు.కనకరావు, ఎం.వి.చంద్రమోహన్, ఎం.శ్రీదేవి, ఎండీ.నజీర్, పి.రాజేష్, ఇర్షాద్, కే.లలిత, దుర్గారావు, యు.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్, NTR జిల్లా, విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్, ఇందిరానాయక్ నగర్ వాస్తవ్యులు శ్రీ పిన్నంశెట్టి శివరామ్ గారి భార్య శ్రీమతి పిన్నంశెట్టి లక్ష్మి గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కొత్తూరు లక్ష్మీనారాయణ గారి కుమారుడు కొత్తూరు వెంకట చంద్రమోహన్ గారు మరియు శ్రీ ముప్పల వెంకట రామ సుబ్బారావు గారి భార్య ముప్పల వెంకట విజయలక్ష్మి గార్లు, శ్రీ ఇట్లా అప్పల నరసయ్య గారి కుమారుడు ఇట్లా సూర్యనారాయణ గారి నుండి రిజిష్టరు దస్తావేజు నెం. 1557/2008 ద్వారా క్రయం పొంది విజిటీయమ్ ఉడా వారి వలన ప్రొసిడింగ్స్ నెం. R.C.C. 2/7136/2008 R.L.P. No. 26 / 2009 గా లేఅవుట్ అప్రూవల్ కాబడినట్టి ప్లాట్ నెం.3 ఆస్తిని వారి స్వాధీన హక్కుభుక్తములలో కలిగియున్నారు అని తెలియపరచినారు. కావున నా క్లయింట్, శ్రీమతి పిన్నంశెట్టి లక్ష్మి గారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని క్రయం పొందుటకై విక్రయ ఖరారు పొందియున్నారు. కావున నా క్లయింట్ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని క్రయం పొంది రిజిష్టరు చేయించుకొనుటకు ఎవరికి అయిన ఎటువంటి అభ్యంతరములు గాని, కోర్టు జప్తులు గాని, తనఖాలు గాని మరియేఇతర అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోగా ఈ క్రింది అడ్రసుకు Regd. Post with Ack. Due ద్వారా వారి క్లయిమ్‌లు గాని మరియేఇతర అభ్యంతరములను గాని తెలియజేయగలరు. లేనియెడల ఆపై వచ్చు అభ్యంతరములు గాని, క్లయిమ్‌లు గాని నా క్లయింట్‌ని బైండ్ చేయజాలవు అని యావన్మందికి తెలియజేయటమైనది.

షెడ్యూలు : లోగడ కృష్ణాజిల్లా, ప్రస్తుతము యన్‌టిఆర్ జిల్లా నున్న సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన, నున్న గ్రామ ఆర్.యస్.నెం. 785/1రు VGTM UDA వారి R.L.P. No. 26/2009 దాఖలా ప్లాట్ నెం. 3 దాఖలా చ. 511 గజములు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలముకు హద్దులు : **తూర్పు :** కొరప్రోలు సంజీవరెడ్డి గారి ఆస్తి అ.89.0లు, **దక్షిణం :** లార్రెన్ ట్రీప్స్ వారి ఆస్తి ప్రహరీ గోడ హద్దు అ.51.9.లు, **పడమర :** సాన శ్రీనివాసరావు గారి ఆస్తి, అ.89.0లు, **ఉత్తరం :** అ.40.00 ల వెడల్పు గల రోడ్డు అ.51.9లు.

KOLLIPARA KUMAR, Advocate
Beside Hotel ilapuram Smart, Ramarao Street, Gandhinagar, VJA-3. Cell : **94409 88010**

మంత్రి నారా లోకేష్‌ను కలిసిన బుద్దా వెంకన్న

వన్‌టౌన్, అక్టోబరు 11 : రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న శుక్రవారం రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు దసరా శుభాకాంక్షలు అందచేశారు.

ఏఆర్ గ్రౌండ్స్‌లో ఆయుధపూజ

విజయవాడ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : ఎంజీ రోడ్డులోని వ్యాస్ కాంప్లెక్స్ వెనుక ఉన్న ఏఆర్ గ్రౌండ్స్‌లో శుక్రవారం పోలీసులు ఆయుధపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు దంపతులు పాల్గొన్నారు. ఇక్కడ వాహనాలకు పూజలు నిర్వహించారు. ఆయుధగారంలో ఆయుధాలను అమ్మవారి చిత్రపటం వద్ద ఉంచి పూజలు చేశారు. కార్యక్రమంలో డీసీపీ ఉదయరాణి, ఏడీసీపీలు ప్రసాద్, కృష్ణంరాజు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు తదతరులు పాల్గొన్నారు.

తిరువూరు పార్టీ శ్రేణులకు అధిష్ఠానం బుజ్జగింపు!

- ఎమ్మెల్యే కొలికపూడి ఒంటెద్దు పోకడలపై ఆరా
- అందరినీ కలుపుకుని పోవాలని పార్టీ శ్రేణులకు ఆదేశం
- హద్దు మీరితే చర్యలు తప్పవని రాష్ట్ర నేత హెచ్చరిక

తిరువూరు, అక్టోబరు 11 : తిరువూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే తీరుపై తీవ్ర ఆగ్రహంగా ఉన్న నాయకులు, కార్యకర్తల్ని పార్టీ అధిష్టానం మంగళగిరి టీడీపీ కార్యాలయానికి పిలిపించి ఒక్కొక్కరి అభిప్రాయం సేకరించింది. గురువారం రాత్రి నిర్వహించిన సమావేశంలో పార్టీశ్రేణులు తమ తమ అభిప్రాయాలను స్పష్టంగా చెప్పడంతో, తదుపరి మధ్యమార్గంగా అధిష్టానం ఒక సూచన చేసినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో భవిష్యత్‌లో జరిగే పార్టీ కార్యక్రమాల్లో వీరు పాల్గొంటారా లేదా అన్న మీమాంస స్థానిక క్యాడర్‌లో నెలకొంది.

కొద్దినెలలుగా స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి ఒంటెద్దు పోకడలు అనుసరించడం, పార్టీ నేతలు కార్యర్తల పట్ల అనుచిత వ్యాఖ్యలను నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు నిరశిస్తూ, రాష్ట్ర కార్యాలయ అధిష్టానానికి ఫిర్యాదుచేసినట్టు సమాచారం. కొద్ది రోజులుగా నియోజకవర్గంలో పార్టీ క్యాడరు గందరగోళంలో ఉంది.

సుదీర్ఘకాలం తరువాత సమష్టి కృషితో నియోజకవర్గంలో టీడీపీ రికార్డు మెజార్టీతో గెలుపొందినా.. తదుపరి పరిణామాలతో పార్టీ శ్రేణులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఎమ్మెల్యే తీరు అధిష్టానం దృష్టికి వెళ్లింది. ఈనెల 6న పట్టణంలోని ఒక కల్యాణ మండపంలో నియోజకవర్గస్థా సమావేశం ఏర్పాటు చేయగా, సీనియర్లు బహిష్కరించారు. ఈ సమాచారంతో పార్టీ అధిష్టానం సూచనల మేరకు ఎంపీ కేశినేని చిన్ని, పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్లరామయ్య, తదితర నాయకులు స్వయంగా మండలంలో అసంతృప్తులతో సమావేశం నిర్వహించారు. అనంతరం అధిష్టానం సూచనల ప్రకారం, మండల ముఖ్యనాయకులు, కార్యకర్తలు మంగళగిరి పార్టీ కార్యాలయానికి రావల్సిందిగా సూచించగా, ఈనెల 10న పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సమక్షంలో తమ ఇబ్బందులు, సమస్యలు వివరించినట్టు సమాచారం. గత పరిణామాలు పునరావృతం కాకుండా అందర్నీ కలుపుకుంటు కార్యక్రమాలు నిర్వహిస్తానని ఎమ్మెల్యే అధిష్టానం వద్ద తెలిపినట్టు తెలిసింది. ఈ మేరకు పాతపరిస్థితులు పునరావృతమయితే సంబంధిత వ్యక్తులపై అధిష్టానం కఠినంగా వ్యవహరిస్తుందని పార్టీ అధ్యక్షుడు హెచ్చరించినట్టు సమాచారం.


బతుకమ్మకు పూజలు చేస్తున్న తాతయ్య సతీమణి శ్రీదేవి, చైర్మన్ రాఘవేంద్ర సతీమణి తదితరులు

ముగిసిన బతుకమ్మ ఉత్సవాలు

జగ్గయ్యపేట, అక్టోబరు 11:పట్టణంలో శ్రీ రేణుక పరమేశ్వరీ అమ్మ వారి దేవస్థానంలో గురువారం రాత్రి సద్దుల బతుకమ్మతో బతుకమ్మ ఉత్సవాలు ముగిశాయి. బతుకమ్మ అభివృద్ధి కమిటి, ఎస్ఎస్‌కే సమాజ్ సం యుక్తంగా ఏర్పాటు చేసిన వేడుకలకు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సతీమణి శ్రీదేవి, మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర దంపతు లు, రామ్‌కో ప్రెసిడెంట్ శ్రీవాత్సవ దంపతులు హాజరై బతుకమ్మలకు పూజలు చేశారు. భారీ పరిమాణంలో తయారుచేసిన బతుకమ్మలను చూసేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. దేవస్థానం కమిటి, బతు కమ్మ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న కాజ రవికుమార్

వాలీబాల్ పోటీలు ప్రారంభం

గంపలగూడెం, అక్టోబరు 11: గంపలగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ యూత్ వాలీబాల్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను గ్రామ టీడీపీ అధ్యక్షుడు కాజ రవికుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నిర్వహకుడు బర్ల బాలకృష్ణ, కటారు విజయ్‌బాబు, కోట రాములు పాల్గొన్నారు.

సాగును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

జగ్గయ్యపేట రూరల్, అక్టోబరు 11: వాతావరణానికి అనుకూలమైన కొత్త పంటలను పండించేందుకు ఔత్సాహిక రైతులు ముందుకు రావాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం బలుసుపాడు గ్రామంలో కుంకుమ పువ్వు సాగును ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కాశ్మీర్‌లో సాగయ్యే కుంకుమ పువ్వు ఈ ప్రాంతంలో సాగు చేసేందుకు కృషి చేసిన రైతు రవీంద్రబాబును అభినందించారు. జూన్ నుంచి డిశంబరు వరకు పంట వస్తుందని రైతు తెలిపారు. కాశ్మీర్ వాతావరణానికి జగ్గయ్యపేట వాతావరణానికి అనుసంధానమయ్యేలా ఆర్టిఫిషియల్ వాతావరణాన్ని ఏర్పాటు చేసి సాగు చేస్తున్నామన్నారు. ఖర్చుతో కూడుకున్న దుంపలను కాశ్మీర్ నుంచి ప్రత్యేకంగా తెప్పించి తేమలో సాగు చేస్తున్నామని తెలిపారు.


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే సామినేని.

రక్తదాన శిబిరం ప్రారంభం

నందిగామ రూరల్, అక్టోబరు 11: తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం టీం పవన్ ఆర్మీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించటం అభినందనీయమని జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే, జనసేన పార్టీ నాయకుడు సామినేని ఉదయభాను పేర్కొన్నారు. స్థానిక క్లాత్ మర్చంట్ హాల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని నియోజకవర్గ ఇంచార్జ్ తంబళ్లపల్లి రమాదేవితో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా నిర్వహించాల్సిన రక్తదాన శిబిరం వరదల కారణంగా నిలిచిపోయింది. దీన్ని శుక్రవారం నిర్వహించామన్నారు. రక్తదానం చేసి మరొకరి ప్రాణాలను కాపాడాలంటే రక్తదాన శిబిరాలు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల ప్రభాకర్, తాటి కృష్ణ, జంగాల శ్రీనివాసరావు, పుప్పాల భరత్‌సాయి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	130,139, 150
చికెన్ విత్ స్కిన్	254
చికెన్ స్కిన్‌లెస్	264

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.525



ఆర్టీసీ డిపోను పరిశీలించిన తాతయ్య


వినతిపత్రం అందచేస్తున్న కార్మికనేతలు

జగ్గయ్యపేట, అక్టోబరు 11: జగ్గయ్యపేట ఆర్టీసీ డిపోను స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ ఆర్‌ఎంను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య శుక్రవారం ఫోన్‌లో కోరారు. ఆర్టీసీ కార్మికనేత కల్యాణం కృష్ణారావు నేతృత్వంలో పలువురు కార్మికులు తాతయ్యను కలిశారు. 60 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన డి పో గ్యారేజ్, మెకానిక్ షెడ్, ఇతర భవనాలన్నీ కాలం చెల్లాయని వివరించారు. స్పేర్ పార్ట్‌లు ఉండటం లేదని, డిపోలో ఒక్క ఎక్స్‌ప్రెస్ సర్వీసూ లేదన్నారు. డిపో అస్తవ్యస్తంగా ఉందని ఆయన దృష్టికి తేగా వెంటనే ఆర్‌ఎంతో ఫోన్‌లో మాట్లాడి స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరారు.

కళాకారులకు సత్కారం


కళాకారిణిలకు మెమెంటో అందచేస్తున్న ఉదయభాను

జగ్గయ్యపేట, అక్టోబరు 11: పట్టణంలో నకాసిబజార్‌లో కనకదుర్గ అమ్మవారిని మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను దర్శించుకుని పూజలు చేశారు. దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన కూచి పూడి నృత్య ప్రదర్శనను తిలకించిన్నృత్యకారిణిలను సత్కరించారు. ఆయనకు దేవస్థానం ప్రయివేట్ ఇంప్రూవ్‌మెంట్ కమిటి చైర్మన్ కోలపల్లి బుల్లిబాబు, ముత్యాల కనకరావు, శేషు తదితరులు ఉదయభానుకు స్వాగతం పలికారు.





కార్మికుడు బలవన్మరణం

జగ్గయ్యపేట, అక్టోబరు 11: విశాఖస్టీల్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో ఆర్వో వాటర్ ప్లాంట్‌లో పనిచేసే పట్టణానికి చెందిన గుగ్గిళ్ల శ్రీను (35) శుక్ర వారం బలవన్మరణానికి పాల్పడినట్టు జగ్గయ్యపేట ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో ఉన్న ఆర్వో ప్లాంట్ కాంట్రాక్టర్ కింద శ్రీను టౌన్‌షిప్‌లో ఇంటింటికి క్యాన్లు సరఫరా చేస్తున్నాడు. శుక్ర వారం సాయంత్రం పని పూర్తయ్యాక కూడా ప్లాంట్‌లోనే ఉన్నాడు. శ్రీను ఎంత సేపటికి ఇంటికి రాకపోవటం, ఫోన్ ఎత్తి మాట్లాడక పోవటంతో బంధువులు ప్లాంట్ వద్దకు వచ్చి చూడగా ఉరేసుకుని కనిపించాడని ఎస్సై చెప్పారు. శ్రీను పట్టణంలో నాగమయ్యబజార్‌లో నివాసం ఉంటున్నాడు. బార్యా, పిల్లలు ఉన్నారు. ఇంటి వద్ద విద్యుత్ స్థంభం రిపేర్ విషయమై గొడవ జరిగిందని బంధువులు చెప్పారు. అనుమానాస్పద మృతి కేసు నమోదు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.



















కొండపల్లి బొమ్మను బహూకరిస్తున్న ఎమ్మెల్యే వసంత

ఎమ్మెల్సీగా ఆలపాటి గెలుపు తథ్యం

●ఎమ్మెల్యే వసంత

గొల్లపూడి, అక్టోబరు 11: ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన మాజీమంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (రాజ) గెలుపు తథ్యమని వైసీపీకి ఓటు అడిగే అర్హత కూడా లేదని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. గొల్లపూడి దత్త కల్యాణ మండపంలో శుక్రవారం ముఖ్య నేతల, కార్యకర్తల, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ల, అనుబంధ సంఘాలతో సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల ఓటు నమోదు, ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు ఆయన అధ్యక్షత వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలను అభివృద్ధి చేయకుండా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఈప్రాంతంపై పగబట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీని భూస్థాపితం చేసే వరకూ ప్రతీ ఒక్క కార్యకర్త యుద్ధంలో సైనికుల్లా పని చేయాలన్నారు. తొలుత స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళలర్పించారు. ఈసందర్భంగా రాజాకు ఎమ్మెల్యే వసంత కొండపల్లి బొమ్మను బహూకరించారు. ఈసమావేశంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, విజయవాడ ఎపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు, జంపాల సీతారామయ్య, అక్కల రామ్మోహన్ రావు, ఉయ్యూరు వెంకట నరసింహారావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పాల్వంచు కోసం ప్రత్యేక బృందాలు

జగ్గయ్యపేట రూరల్, అక్టోబరు 11: కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తూ కంపెనీ సొమ్ము సొంత ఖాతాలోకి మళ్లించుకుని పరారీలో ఉన్న నిందితుడు పాల్వంచు శ్రీనివాసరావును పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు ఎస్ఐ తోట సూర్య శ్రీనివాస్ తెలిపారు. సిమెంట్ కంపెనీలో పదేళ్లగా కంప్యూటర్ ప్రోగ్రాం ఉద్యోగం చేస్తున్న శ్రీనివాసరావు తనకున్న పరిజ్ఞానంతో 53 నెలలుగా ప్రతీ నెలా కొంత మొత్తం చొప్పున తన జీతాన్ని పెంచుకుంటూ రూ. 86.50 లక్షల నగదును అక్రమంగా తన సొంత ఖాతాకు మళ్లించుకున్నాడు. ఈ విషయంపై ప్రెసిడెంట్ గోపాలకృష్ణంరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని నిందితుడిని పట్టుకునేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు



నందిగామలో సత్యమ్మ అమ్మవారు



గొల్లపూడిలో..



జగ్గయ్యపేటలో..



తిరువూరులో..

జగన్మాత నమోస్తుతే..

నందిగామ రూరల్, అక్టోబరు 11: అంబారుపేటలోని సత్యమ్మ అమ్మవారు శుక్రవారం మహిషాసురమర్థిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈవో హరిగోపీనాద్ పర్యవేక్షణలో అమ్మవారికి అష్టోత్తర సహస్రనామ పూజలు చేశారుజగన్మాత ఉగ్రరూపం శాంతించేందుకు మహిళలు ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి గరుడజ్యోతులతో హారతిచ్చారు. సామూహిక కుంకుమార్చన పూజల్లో పట్టణానికి చెందిన కోవెలమూడి వెంకట నారాయణ దంపతులు పాల్గొన్నారు. సత్యమ్మని జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే, జనసేన పార్టీ నాయకుడు సామినేని ఉదయభాను దర్శించుకుని పూజలు చేశారు.

గొల్లపూడి: గొల్లపూడిలోని తన కార్యాలయంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తన సతీమణి శిరీషతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం తీర్థ ప్రసాద వినియోగం గావించారు.ఎన్డీఏ నేతలుపాల్గొన్నారు. సాయిపురంకాలనీలో సాయిబాబా ఆలయ మం దిరంలో ఆలయ అధ్యక్షుడు రావూరి కిషోర్ దంపతులు చండీ హోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కమిటీ సభ్యులు దేవినేని రా మయ్య, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, కాజ కృష్ణారావు, మన్నే నాగేశ్వరరావు భక్తులు ,తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: కొటికలపూడిలోని రామాలయంలో అమ్మవారు శుక్రవారం మహిషాసుర మర్థినిగా భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

జగ్గయ్యపేట:పట్టణంలో మహాలక్ష్మీ అమ్మవారి వెండి దేవాలయం, కన్యకపరమేశ్వరీ, శ్రీరేణుక పరమేశ్వరీ, కనకదుర్గ అమ్మవారు, దుర్గాపురం దుర్గాదేవి అమ్మవారు మహిషాసుర మర్థినిగా దర్శనమిచ్చారు. కోదాడ రోడ్డులో ఏర్పాటు చేసిన మండపంలో ఎమ్మెల్యే తాతయ్యపూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

జగ్గయ్యపేట రూరల్: ముక్త్యాలలోని భవానీ ముక్తేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు శుక్రవారం మహిషాసురమర్థినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్ సౌజన్యంతో పూజలు చేశారు. ఈవో సురేష్‌బాబు పర్యవేక్షించారు.

రెడ్డిగూడెం: రెడ్డిగూడెంలో అమ్మవారు భక్తులకు మహిషాసురమర్థినిగా దర్శనమిచ్చారు. కొత్త నాగులూరులో పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

విస్సన్నపేట: విస్సన్నపేట కనకదుర్గా ఆలయం, పుట్రేల మారెమ్మ ఆలయాల్లో అమ్మవారు శుక్రవారం మహిషాసురమర్థినిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

తిరువూరు: స్థానిక శాంతి నగర్‌లో కనకదుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని, మహిషాసుర మర్థినీదేవిగా అలంకరించారు. పట్టణ శివారు పిటి కొత్తూరులో రామాలయం ఆలయంలో సాయంత్రం ఆలయం వద్ద మహిళలు కో లాటం, బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. రంగనాయకస్వామి, బైపాస్‌రోడ్డు, కూరగాయల మార్కెట్, యాదవ బజార్, మండలంలోనిప్రతిష్ఠించిన అమ్మవార్లకు పూజలు నిర్వహించారు.

గంపలగూడెం: మండలంలోని ఆయా ఆలయాల్లో అమ్మవార్లు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. గంపలగూడెం రామాలయం వద్ద దుర్గాదేవి అమ్మవారు, అర్లపాడులో దాసాంజనేయ స్వామి దేవస్థానంలోని అమ్మవారు మహిషాసుర మర్దినిగా దర్శన మిచ్చారు. మెట్టగుట్ట శేషాచల శ్రీనివాసస్వామి ఆలయంలో గజలక్ష్మి అమ్మవారు సౌభాగ్య లక్ష్మి అమ్మవారుగా దర్శనమిచ్చారు.

పెనుగంచిప్రోలు : మండలంలోని ఆలయాల్లో 9వ రోజు శుక్రవారం అమ్మవారిని మహిషాసురమర్థిని రూపంలో అలంకరించారు. మహిషాసురమర్థిని అలంకారంలో ఉన్న అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

రాష్ట్ర వైసీపీ కార్యదర్శిగా ఇంటూరి

జగ్గయ్యపేట, అక్టోబరు 11 :రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ (చిన్నా)ను నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు. మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చే రాక ఇంటూరి జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయకర్త పదవికి మాజీ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావుతో పాటు పోటీ పడ్డాడు. నియోజకవర్గ సమన్వయకర్త పదవి తన్నీరును వరించటంతో, అధిష్ఠానం ఇం టూరి సే వలను రాష్ట్ర కార్యదర్శి పదవి ఇచ్చి పా ర్టీకి సేవలను ఉపయోగించుకోవాలని భావించింది. ఈ సందర్భంగా ఇంటూరి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



జగన్‌తో ఇంటూరి చిన్నా

రతన్ టాటాకు ఘన నివాళి

గొల్లపూడి, అక్టోబరు 11 : పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మరణం పారిశ్రామిక రంగానికి, దేశానికి తీరని లోటని ఎన్డీఏ నేతలు అభిప్రాయపడ్డారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ గొల్లపూడి దత్త కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో రెండు నిముషాలు మౌనం పాటించారు. ఎమ్మెల్యే వసంత, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, నెట్టెం రఘురాం, అశోక్‌బాబు, జంపాల సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కూటమి నేతలు

ముగిసిన వాలీబాల్ పోటీలు

విస్సన్నపేట, అక్టోబరు 11: తెల్లదేవరపల్లి గ్రామంలో రెండ్రోజుల పాటు నిర్వహించిన మండల స్థాయి ఆటల పోటీలు శుక్రవారంతో ముగిశాయి. విజేతలకు ఎస్సై జి.రామకృష్ణ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయల నాగరాణి, రాజ, రాయల సుబ్బారావు, ధారవతు చలపతిలు పాల్గొన్నారు. ప్రైజు మనీ స్పాన్సర్స్‌గా ప్రముఖ ఎన్నారై వల్లభనేని గిరిబాబు, తదితరులు వ్యవహరించారు.

ఒకరిపై దాడి

గంపలగూడెం, అక్టోబరు 9: పాతకక్షలు పురస్కరించుకొని ఒకరిపై బుధవారంరాత్రి పలువురు వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. మేడూరు గ్రామానికి చెందిన యుద్దనపుడి గోపాలకృష్ణ అనే వ్యక్తి నాలుగు రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన బరిగెల రామకృష్ణను తీసుకున్న అప్పుకు సంబంధించిన డబ్బు అడినందుకు తీవ్రంగా గాయపరిచాడు. ఈవ్యవహారాన్ని దృష్టిలో పెట్టుకొని పొలం నుంచి వస్తున్న గోపాలకృషపై రామకృష్ణ తండ్రి నాగేశ్వరరావు, సోదరుడు వేణు తదితరులు దాడి చేసి గాయపరిచారు. గాయపడిన గోపాలకృష్ణను ఆసుపత్రికి పంపి కేసు నమోదు చేసి ఎస్సై శ్రీను దర్యాప్తు చేస్తున్నారు.

త్రిపుల్‌ఐటీ విద్యార్థినికి సన్మానం

తిరువూరు, అక్టోబరు 11: అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఇడుపులపాయ త్రిపుల్‌ఐటిలో చదువుతున్న పట్టణానికి చెందిన విద్యార్థిని షేక్ ముబీనాను, అంగ్ల ఉపాధ్యాయుడు ఎం.రాంప్రదీప్ శుక్రవారం సన్మానించారు. పట్టణంలోని ఐడియాస్ స్వచ్చంద సంస్థలో బాలికాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐడియాస్ డైరెక్టర్ ఎ.శౌరి, పుల్లారావు తదితరులు బాలికా సంరక్షణపై పలు అంశాలు వివరించారు.